


# విద్యార్థుల్లో జ్ఞాపక శక్తి పెంచేందుకు కృషి చేయాలి

**కలెక్టర్ హనుమంతరావు**

బీబీనగర్, మార్చి 15 ప్రభాతవార్త

విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరిగేందుకు మంచి విద్యను, సలహాలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని జమీలపేట జిల్లా పరిషత్


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 16, మార్చి 2025 16 పేజీలు


# ఇండ్ల నిర్మాణానికి.. కేంద్రం మెలిక




## కేంద్రం రూపొందించిన యాప్‌తో సర్వే చేయాలి

- జాబితాను తోసి పుచ్చిన కేంద్రం
- ఆమోదించాలంటున్న రాష్ట్ర ప్రభుత్వం
- గందరగోళంగా మారిన గృహాల నిర్మాణం
- పైలట్ ప్రాజెక్టు కింద గ్రామాల ఎంపిక
- ధ్రువీకరణ పత్రాలు అందజేసిన అధికారులు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేసేందుకు గాను ఇందిరమ్మ గృహాల నిర్మాణ పథకానికి శ్రీకారం చుట్టింది. 6 గ్యారంటీలలో భాగంగా ఇందిరమ్మ గృహాల నిర్మాణము ఒక పథకంగా ప్రవేశపెట్టి ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. గ్రామాల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ గృహం ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఈ నేపథ్యంలో ఒక్కొక్క నియోజకవర్గానికి మొదటి విడతగా 3500 గృహాలను మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల తో పాటు ఆ తర్వాత వచ్చిన దరఖాస్తులను కూడా విచారణ చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేశారు. ధ్రువీకరణ పత్రాలు కూడా అందజేశారు. పైలట్ ప్రాజెక్టు కింద పలు గ్రామాలను ఎంపిక చేశారు. సదరు గ్రామాల్లో గృహాల నిర్మాణము కొనసాగుతుంది. మోడల్ ఇందిరమ్మ ఇంటిని కూడా నిర్మించారు. దాని ప్రకారం గ్రామాల్లో లబ్ధిదారులు ఇందిరమ్మ గృహాలను నిర్మించుకునేందుకు సిద్ధమయ్యారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 గృహాల చొప్పున మంజూరు చేసిన సంగతి తెలిసిందే. పైలట్ ప్రాజెక్టు లో భాగంగా గ్రామాలను ఎంపిక చేసి ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 71 మండలాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు, నల్లగొండ జిల్లాలో 31 మండలాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు



2 లో..

# ఇందిరమ్మ మోడల్ ఇంటిని ఆవిష్కరించిన కలెక్టర్




నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 15

రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ప్రతిష్టాత్మకంగా నిర్మించి ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్ కుమార్ ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఒక్కోటి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతన 3500 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని సంకల్పించడమే కాకుండా, మంజూరు చేసింది. ఇందులో భాగంగా వివిధ రకాల డిజైన్లతో కూడిన ఇందిరమ్మ ఇండ్ల నమూనాలను ఇదివరకే ప్రజల్లో

# నెరవేరని పేదల సొంతింటి కల



**భువనగిరి, ప్రభాతవార్త :** పేద, మధ్యతరగతి ప్రజలను ఊరిస్తున్న సొంతింటి కల తీరడం లేదు. సొంతిళ్ళు లేక అద్దె ఇంట్లో ఉంటూ సమస్యల లొగిళ్ళ నడుమ జీవనం గడుపుతున్న పేద ప్రజానీకానికి తిప్పలు తప్పడం లేదు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు యేండ్లు గడిచిపోతున్న హక్కు పత్రాలు అందకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇటీవల ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు జిల్లాలో నిర్వహించిన సంఘటనలు లేకపోలేదు. కండ్ల ఎదుటనే ఇళ్ళు కనిపిస్తున్నా వాటిని కేటాయించకుండా తాత్సారం చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.





- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలు మారిన వైనం
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- తరుచూ చోటుచేసుకుంటున్న చోరీలు
- చోద్యం చూస్తున్న అధికారులు

వీటిని తోడు కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించతలపెట్టిన డబుల్‌బెడ్‌రూంల నిర్మాణాలకు కొన్ని మండలాల్లో స్థల సేకరణ జరగకపోవడంతో శిలాఫలకాలకే పరిమితం అయ్యాయి. మరికొన్ని మండలాల్లో కోట్లాది రూపాయల ప్రజాధనంతో

2 లో..

## ఇండ్ల నిర్మాణానికి కేంద్రం మెలిక

(మొదటి పేజీ తరువాయి..)

ఉన్నాయి. గ్రామాల విషయానికొస్తే సూర్యాపేట జిల్లాలో 475 గ్రామాలు, నల్లగొండ జిల్లాలో 844 గ్రామాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామాలు ఉన్నాయి. ఒక్కొక్క మండలంలో ఒక్కొక్క గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి గాను లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వము ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి సంబంధించి మెలిక పెట్టడంతో రాష్ట్ర ప్రభుత్వము డిఫెన్స్ లో పడింది. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వము పలు సూచనలు చేసింది. ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు సంబంధించి అందజేసిన జాబితాను పరిగణించమని కేంద్ర ప్రభుత్వము పేర్కొంది. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వము రూపొందించిన యాప్ తో సర్వే చేస్తేనే వివరాలు తీసుకుంటామని స్పష్టం చేసింది. తిరిగి సర్వే చేసి వివరాలు పంపాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. కేంద్రం నిబంధనల మేరకే సర్వే చేశామని రాష్ట్ర ప్రభుత్వము అంటుంది. పంపిన జాబితాను ఆమోదించాలని కోరుతుంది. కేంద్ర ప్రభుత్వం మాత్రం మెలిక పెట్టి కూర్చోవడంతో ఒకవైపు ప్రభుత్వము మరోవైపు లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు. తిరిగి సర్వే చేయాలంటే మరింత సమయం తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే పథకం అమలులో జాప్యం జరిగింది. తిరిగి కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన యాప్ తో సర్వే చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి తలనొప్పిగా తయారైంది. లబ్ధిదారులు కూడా గృహాల నిర్మాణానికి సిద్ధమయ్యారు. మోడల్ ఇందిరమ్మ గృహాలను ఇప్పటికే నిర్మించారు. దాని ప్రకారం గ్రామాల్లో గృహాల నిర్మాణము చేపట్టాల్సి ఉంటుంది. తాము రూపొందించిన మొబైల్ అప్లికేషన్ ఆధారంగా తిరిగి సర్వే చేసి వివరాలు అందజేయాలని కేంద్ర ప్రభుత్వము స్పష్టం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాల నలో ఇందిరమ్మ గృహాల నిమిత్తం ప్రభుత్వానికి సుమారు 30 లక్షలు దరఖాస్తులు వచ్చాయి. పూర్తిస్థాయిలో విచారణ చేసి 23 లక్షల మందిని అర్హులుగా గుర్తించారు. సొంత స్థలం ఉన్న వారితో పాటు స్వంత స్థలం లేని వారు కూడా జాబితాలో ఉన్నారు. రూపొందించిన జాబితాను కేంద్ర ప్రభుత్వ యాప్ తో అనుసంధానం చేశామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ కేంద్రం మాత్రం అంగీకరించడం లేదు. దరఖాస్తుల్లో బ్యాంకు ఖాతా ద్విచక్ర వాహనాలు పన్ను చెల్లింపు తదితర వివరాలు లేవని సదరు వివరాలు లేకుండా జాబితా తీసుకోమని కేంద్రం స్పష్టం చేసినట్లు తెలుస్తుంది. ఈ విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వము కేంద్రాన్ని గృహాలు మంజూరు చేసే నాటికి వివరాలను అందజేస్తామని విన్నవించినట్లు సమాచారం. అనర్హులకు గృహాలను కేటాయించకుండా కేంద్రం ఖరారు చేసిన నిబంధనలను అమలు చేస్తూ పారదర్శకంగా గృహాల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వము చర్యలు చేపట్టినప్పటికీ సర్వే విషయానికొచ్చేసరికి ఇబ్బందులు ఎదురయ్యాయి. కేంద్ర ప్రభుత్వము రూపొందించిన యాప్ తో సర్వే చేయాలని కేంద్ర ప్రభుత్వము సూచించడంతో రాష్ట్ర ప్రభుత్వం అయోమయంలో పడింది. రాష్ట్ర ప్రభుత్వము పంపిన జాబితాను కేంద్రం పరిగణలోకి తీసుకోకపోతే గృహాల నిర్మాణం భారం అంతా రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వము ఇవ్వాల్సిన నిధులు మంజూరు చేయకపోతే రాష్ట్రమే భరించాలి. రాష్ట్ర ప్రభుత్వము ఒక్కొక్క ఇందిరమ్మ గృహానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. కానీ కేంద్ర నిధులు రాకుంటే పథకం ముందుకు సాగుతుందా అనేది ప్రశ్నార్థకంగా మారుతుంది. రాష్ట్ర ప్రభుత్వము దరఖాస్తుదారులను పలు కేటగిరీలుగా విభజించారు. స్థలం ఇల్లు లేనివారు ఎల్1, సొంత భూమి లేని వారు ఎల్2, అద్దె ఇంట్లో ఉన్న వారిని ఎల్3 గా నిర్దేశించారు. మొదట ఎల్ 1 వారిలో అర్హులను ఎంపిక చేయాలి. వారి వద్దకు ఎంపీడీవో తాసిల్దార్ పురపాలక కమిషనర్ వివిధ అధికారులు నేరుగా వెళ్లి మరోసారి వివరాలు సేకరించాలి. నేటికీ ఈ అంశంపై ఎలాంటి స్పష్టత లేకపోవడంతో ఎంపికైన ఎల్1 జాబితాలో ఉన్న లబ్ధిదారులు స్పష్టత కోసం ఎదురుచూస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు 23 మండలాలు 475 గ్రామాలు ఉన్నాయి. ప్రజా పాలనలో 3,09,062 మంది దరఖాస్తులు చేసుకున్నారు. గ్రామ సభల్లో 28,225 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కొక్క మండలంలో ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయగా 23 మండలాల్లో 4,140 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. అదేవిధంగా నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కూడా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది. ప్రస్తుతము కేంద్ర ప్రభుత్వము పెట్టిన మెలికతో ఇందిరమ్మ గృహాల పరిస్థితి ముందుకు సాగుతుందా ఈ విషయంలో ప్రభుత్వము చొరవ తీసుకొని సమస్య పరిష్కారానికి కృషిచేసి లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చేస్తుందా అనేది వేచి చూడాల్సిందే.



## ఇందిరమ్మ మోడల్ ఇంటిని ఆవిష్కరించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

ప్రత్యేకించి లబ్ధిదారుల అవగాహన కోసం విడుదల చేయడం జరిగింది. నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇంటిని రాష్ట్ర మంత్రులు ఇటీవలే ప్రారంభించిన విషయం తెలిసిందే. అంతేకాక అన్ని మున్సిపల్ పట్టణ ప్రాంతాలు, మండల కేంద్రాలలో సైతం నమూనా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఇదివరకే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, దీంతోపాటు, నమూనా ఇందిరమ్మ ఇండ్ల మోడళ్లను పంపించి జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో ప్రజల అవగాహన కోసం ఏర్పాటు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా జిల్లాకు పంపిన ఇందిరమ్మ మోడల్ ఇంటిని శనివారం తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఇందిరమ్మ ఇండ్లపై లబ్ధిదారులకు, గ్రామీణ ప్రాంత ప్రజలతో పాటు, పట్టణ ప్రాంత ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత గృహ నిర్మాణ శాఖ అధికారులపై ఉందని అన్నారు.

# నెరవేరని పేదల సొంతింటి కల

(మొదటి పేజీ తరువాయి..)



ఇండ్లు నిర్మించిన లబ్ధిదారులకు పంపిణీ చేయకపోతుండడంతో నిర్మించిన ఇండ్ల కిటికీలు, ధరవాజలు చోరీలకు గురవుతున్న సంఘటనలు సైతం జిల్లాలో లేకపోలేదు. మరికొన్ని గ్రామాల్లో అసంపూర్తిగానే ఇండ్ల నిర్మాణాలు ఆగిపోవడంతో పిచ్చిమొక్కలతో అల్లుకుపోయాయి. ఇప్పటికే నిర్మాణం పూర్తి అయ్యి పంపిణీకు రాని ఇండ్లను కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేస్తుందా, సగంలో ఆగిపోయిన ఇండ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగిస్తుందా ...? అసలే పనులు మొదలు ఇండ్ల సంగతి ఏమిటి, వాటిని రద్దు చేస్తుందా, అన్న ప్రజలను ప్రస్తున్న తొలుస్తున్న ప్రశ్నలు ఇవి. గుడిసెలేని గ్రామాలను తీర్చి దిద్దాలనే మహోన్నత లక్ష్యంలో డబుల్‌బెడ్‌రూం నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వంతో నిర్మించిన ఇండ్ల నిర్మాణాలను గ్రామ సభల ద్వారా అనేక మంది లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికి ఇండ్ల కేటాయింపులు మాత్రం లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో 42 ఇండ్లు నిర్మించి పంపిణీ చేస్తే కేవలం 15 మంది మాత్రమే ఉంటున్నారు. దీని అంతటికి ప్రధాన కారణం వీధి లైట్లు, డ్రైనేజీతో పాటు ఇతర సమస్యలు వెంటాడుతుండడంతో పరిష్కరించే నాథుడే కరువ్వడం. భూధాన్‌పోచంపల్లి మండల కేంద్రంలో బస్వాలింగేశ్వర స్వామి వారి కాలనీలో 120 డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు అసంపూర్తిగానే అర్ధాంతరంగా ఆగిపోయాయి. నిర్మించిన ఇండ్లు సైతం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా మారాయన్న ఆరోపణలు లేకపోలేదు. ఇదే మండలంలోని జిబ్లాక్‌పల్లిలో నిర్మించతలపెట్టిన 36 ఇండ్ల నిర్మాణాల సైతం అసంపూర్తిగానే వదిలేశారు. బీ.బీ నగర్ మండలంలోని కొండమడుగులో 30 ఇండ్లు, బీబీ నగర్‌లో 10 ఇండ్లు నిర్మించారు. లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేసి నెలలు గడిచిపోతున్న లబ్ధిదారులకు మాత్రం ఇండ్ల కేటాయింపులు జరగకపోవడంతో తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఈ మండలంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం నిర్మాణాల సముదాయం డంపింగ్‌యార్డుగా మారింది. రాజాపేట, గుండాల, వలిగొండ మండలంలోని ఆరూరు, వెల్వర్తి, నాగారం గ్రామాల్లో డబుల్‌బెడ్‌రూం నిర్మాణాలకు స్థల సేకరణ జరగలేదు. భువనగిరి పట్టణానికి 850 ఇండ్లు మంజూరు కాగా ఇందులో సింగన్నగూడెం వద్ద 444 ఇండ్లను పూర్తి చేశారు. ఉసునాబాద్ వద్ద 116 ఇండ్లను నిర్మించతలపెట్టిన అర్ధాంతరంగానే ఆగిపోయాయి. వనపర్తి, పగిడిపల్లి, అనంతారం గ్రామంలో ఇండ్ల నిర్మాణాలను నిర్మించతలపెట్టిన పూర్తి స్థాయిలో నిర్మాణాలు నోచుకోలేదన్నట్లు తెలుస్తుంది. పోచంపల్లి మండలంలోని దేశ్‌ముఖ్ గ్రామంలో 30 ఇండ్లను ప్రారంభించలేదు. నిర్మించిన ఇండ్లు లబ్ధిదారులకు కేటాయించకపోవడం ఒక ఎత్తు అయితే లబ్ధిదారులకు కేటాయించి ఇండ్లను పంపిణీ చేయకపోవడంతో కోట్లాది రూపాయలతో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం నిర్మాణాలు కొన్ని గ్రామాల్లో శిథిలావస్థకు చేరుకున్నాయి. సొంతింటి కల నెరవేరకపోతుండడంతో ఆశల పల్లకీలో అనేకమంది లబ్ధిదారులు కొట్టుమిట్టాడుతున్నారు. వాస్తవంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2016 మార్చి 05న డబుల్‌బెడ్‌రూం నిర్మాణాలకు అంకురార్పణ చేశారు.

ఎంతో ఆశయంతో నిర్మించతలపెట్టిన డబుల్‌బెడ్‌రూం నిర్మాణాలు యేండ్లు గడిచిపోతున్న గూడు లేని నిరుపేదల దరికి చేరకపోతుండడంతో జిల్లాలో రోజు రోజుకు ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోట్ల రూపాయలతో నిర్మించి నిరూపయోగంగా మారుతున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లను అర్హులైన లబ్ధిధారుల దరికి చేరేలా ఏ మేరకు చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే.

## విద్యార్థుల్లో జ్ఞాపక శక్తి పెంచేందుకు కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)



ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ సందర్శించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సపోర్ట్ ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మంచి సూచనలు , సలహాలు ఇవ్వడం ద్వారా వారికి అవగాహన కలిగి జ్ఞాపకశక్తి పెరిగి చదువులో ముందు ఉంటారన్నారు. విద్యార్థులకు కలెక్టర్ స్వయంగా పలు సలహాలు ఇస్తూ నేర్పించడం జరిగింది. తదుపరి రాకేష్ అనే విద్యార్థిని కలెక్టర్ మ్యాథ్స్ సబ్జెక్టు నుండి సూటి ప్రశ్న వేయగా మంచిగా సమాధానం చెప్పడంతో విద్యార్థి మ్యాథ్స్ లో చాలా చురుకుగా ఉన్నాడని రాకేష్ ను కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు అందరూ మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎంవో శ్రీనివాస్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ రెడ్డి, నరసింహ్మా, విజయ్ కుమార్, మాజీ సర్పంచులు సుభాష్ రెడ్డి, పాండురంగన్ గౌడ్, నాయకులు శ్రీకాంత్, ఏ ఏ పీ సి చైర్మన్ సునీత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐల మంటూ మోసం చేస్తున్న నలుగురు యువకుల అరెస్ట్

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 15 ప్రభాతవార్త*

ఎస్ఐల మంటూ మోసం చేస్తూ దొంగబంగారం కొనుగోలు చేశారని బంగారు షాపుల యజమానులను బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు తెలిపారు. హుజూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో శనివారం రాత్రి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముద్దాయిలు నల్లగొండ జిల్లా నిడమనూరు గ్రామానికి చెందిన చింతలచెరువు ప్రశాంత్, చింతలచెరువు అక్షిత్‌కుమార్, షేక్ ఇర్ఫాన్‌లతోపాటు నల్లగొండ పట్టణం హైమద్‌నగర్‌కు చెందిన షేక్ వాజిద్‌లు అనే యువకులు ఒక గ్రూప్‌గా ఏర్పడి సోషల్ మీడియాల్లో ఉన్న ఎస్ఐల ఫొటోలను డౌన్‌లోడ్ చేసుకొని ఆ ఫోటోలను ట్రూకాలర్, సోషల్ మీడియాలకు ఐడిలుగా పెట్టుకుని గూగుల్ మ్యాప్‌లో అన్వేషించి బంగారు షాపుల అడ్రస్‌లు, యజమానుల వివరాలు తెలుసుకొని నిర్మానుష్య ప్రాంతాలకు వెళ్లి మేము ఎస్ఐలము మాట్లాడు తున్నాం అని పేర్కొంటూ మీరు దొంగతనం చేసిన బంగారం కొనుగోలు చేశారు. అట్టి బంగారం మీ నుంచి రికవరి చేయాలి లేకపోతే జైలుకు వెళతారని బెదిరించి వారి అమాయత్వాన్ని ఆసరాగా చేసుకొని ఆన్‌లైన్ ద్వారా డబ్బులు దండుకుంటు న్నారని సిఐ



తెలిపారు. ఈ విషయంలో భాగంగా ఈనెల 1వ తేదిన తిరుమలగిరికి చెందిన శివకుమార్ అనే జ్యూయలరీ షాప్ యజమానికి ఫోన్‌చేసి నేను రాజంపేట ఎస్ఐని మాట్లాడుతున్న అంటూ నిందితుల్లో ఒకరైన చింతలచెరువు ప్రశాంత్ అతనిని బెదిరించి రూ. 1 లక్ష ఫోన్ పే చేయాలని డిమాండ్ చేయగా భయపడ్డ బంగారం వ్యాపారి రూ.52 వేలు ఆన్‌లైన్‌లో చెల్లించాడని తెలిపారు. అలాగే అదే మాదిరిగా ఈనెల 8న మధ్యాహ్నం వేళ హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన శ్రీ నిధి జ్యూయలరీ షాప్ యజమాని తుడిమెళ్ల నవీన్‌కుమార్‌కు ఫోన్ చేసి నేను కుప్పం ఎస్ఐని మాట్లాడుతున్నాను నువ్వు కొంత మంది దొంగల వద్ద దొంగ బంగా రం కొన్నావు ఆ బంగారం నీ వద్ద నుంచి రికవరీ చేయడంతోపాటు కేసు పెడతామని నువ్వు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని బెదిరించి కేసు లేకుండా చేయాలంటే డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయగా అతను భయపడి రూ.10 వేలు ఫోన్ పే ద్వారా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయంలో అనుమానంవచ్చి హుజూర్ నగర్ పోలీసులను సంప్రదించిన బంగారం వ్యాపారి నవీన్ కుమార్ తనకు జరిగిన మోసం చెప్పగా ఈ విషయంలో కేసు విచారణ చేస్తూ ఎస్ఐ జి.ముత్తయ్య గోపాలపురం గ్రామ శివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా నలుగురు నేరగాళ్లు మోటార్ బైక్‌లపై కోదాడ వెళుతుండగా పట్టుబడ్డారని, వారిని విచారించగా నేరం ఒప్పుకున్నారన్నారు. వారి వద్ద నుంచి రెండు మోటార్ సైకిళ్లు, 4 సెల్‌ఫోన్లు, రూ.24,900ల నగదు స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు సిఐ చరమందరాజు తెలిపారు. ఎవరైనా బంగారం వ్యాపారులకు ఇలాంటి ఫోన్ కాల్స్ వచ్చినపుడు భయపడకుండా పూర్తి స్థాయిలో సమాచారం తెలుసుకోవాలని అవసరమైతే సమీప పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి తెలపాలని మోసాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని సిఐ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ జి.ముత్తయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాన్షీరామ్ జయంతి

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 15:*



హాలియా మున్సిపాలిటీలో మాన్యవర్ కన్షీరామ్ జయంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి రవి మాట్లాడుతూ ఈ భారతదేశంలో మహాత్మ జ్యోతిరావు పూలే అంబేద్కర్ గారి పోరాటాన్ని ముందుకు నడిపించిన యుద్ధ వీరుడు మాన్యవర్ కన్షీరామ్ అని ఆయన సామాజిక సాంస్కృతిక రాజకీయ పోరాటాల ద్వారా వేల మంది కార్యకర్తలను వేల మంది ఉద్యోగస్తులను సమీకరించి బాంసేఫ స్థాపించి ఈ అగ్రకుల మనువాద పార్టీలైన బిజెపి కాంగ్రెస్ జాతీయ పార్టీలను ఓడించి ఉత్తర్ ప్రదేశ్ లో బి.ఎస్.పి పార్టీని స్థాపించి బహుజన రాజ్యాన్ని నిర్మించి ఒక దళిత మహిళను ముఖ్యమంత్రి చేసిన ఘనత కాన్షిరామ్ ది అని కొనియాడారు. కార్యక్రమంలో నిడమనూరు మండలం అధ్యక్షుడు రమేష్, అనుముల మండల కమిటీ సభ్యులు గోవర్ధన్, ప్రసాద్, కోటేష్, నరేంద్ర ప్రసాద్, లక్ష్మణ్, శివశంకర్, కొండల్, అచిత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి

*పెద్దవూర మార్చి 15 ప్రభాతవార్త*

మండలం లోని తుంగతుర్తి గ్రామానికి చెందిన మెండే రాజేష్ స్వప్న నూతన దంపతులను శనివారం హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ఆశీర్వదించారు. వారి వెంట కోట నాగిరెడ్డి, పగడాల నాగరాజు, ఇరుమాది వెంకటరెడ్డి, జూపల్లి మల్లయ్య, దుగ్యాల శంకర్, నడ్డి సాంబయ్య, మెండే సాలయ్య, జూపల్లి వెంకన్న, తన్నీరు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు



**ఆత్మకూరు(ఎం):మార్చి 15 ప్రభాతవార్త** తిమ్మాపురం ఎక్స్ రోడ్ వద్ద బైకును ఢీకొన్న ఆర్టీసీ బస్సు. ఆత్మకూరు(ఎం) మార్చి 15 ప్రభాతవార్త: ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం తిమ్మాపురం ఎక్స్ రోడ్డు వద్ద చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన చామల రమేష్(35) హైదరాబాద్ 2 డిపోకు చెందిన టీఎస్ 08 యుబి 4865 ఆర్టీసీ బస్సు హైదరాబాదు నుంచి తిరుమలగిరితుంగతుర్తి (మరిపేడి బంగ్లా) వైపు వెళ్తుండగా తిమ్మాపురం ఎక్స్ రోడ్ వద్ద రోడ్డు దాటుతుండగా బైక్ పై వెళుతున్న యువకుడిని ఆర్టీసీ బస్సు వెనక నుండి ఢీకొట్టింది. చామల రమేష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 అంబులెన్స్ లో భువనగిరి ప్రభుత్వాసుపత్రి కి తరలించిగా మార్గమధ్యలో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. పిల్లలు చిన్న వయసులోనే తండ్రిని కోల్పోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ సంఘటన పై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణయ్య తెలిపారు

## నేడు విద్యుత్ కు అంతరాయం

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 15:*

33 ఏ ఈ హెచ్ టి లైన్ వర్క్ ఉన్నందున మెయింటెనెన్స్ కారణంగా హాజరీగూడెం సబ్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ ధనరాజ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హజారిగూడెం సబ్ స్టేషన్ పరిధిలోని హజారి గూడెం, ఆలీనగర్, చల్మారెడ్డి గూడెం, కొట్టాల, వెంకట్ నగర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు వ్యవసాయ, గృహ, వాణిజ్య, విద్యుత్ వివరాలు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

## నేరాలు-దారుణాలు

## పంతంగి టోల్‌గేట్ వద్ద 22 కిలోల గంజాయి పట్టివేత

గంజాయితో పాటు రెండు వాహనాలు స్వాదీనం..
ఐదుగురు నిందితుల అరెస్టు



**చౌటుప్పల్, మార్చి 15 ప్రభాతవార్త** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద ఎస్ఓటి పోలీసులు, చౌటుప్పల్ పోలీసులు వాహనాలను తనిఖీ చేసిన సమయంలో అక్రమంగా తరలిస్తున్న గంజాను పోలీసులు పట్టుకుని స్వాదీనం చేసుకున్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా బాలపూర్ ఎర్రకుంటకు చెందిన మహ్మద్ ఇమ్రానోద్దిన్(32), హైద్రాబాద్‌లోని సంతోష్‌నగర్‌కు చెందిన అబ్దుల్ ఆసిఫ్(26), మసిన్‌ఖాన్(25), చంద్రాయన్‌గుట్టకు చెందిన మహ్మద్ అమీర్(26), సంతోష్‌నగర్‌కు చెందిన సయ్యద్ ఇస్మాయిల్(24)లు టిఎస్11 ఈడ్ల్యూ 4138, మహేంద్ర ధార్ కాను నెం. టిఎస్11ఆవై 0972 ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ నుంచి హైద్రాబాద్‌కు రవాణా చేయబడిందని, 22 కిలోల కాంట్రా బ్యాండ్ గంజాయిని సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టుబడిన నిందితులను జ్యూడిటీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పోలీస్ ఇన్స్‌పెక్టర్ నమ్మదకుమార్ తెలిపారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

: నగుదు, సెల్‌ఫోన్లు స్వాధీనం
–మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య

**మిర్యాలగూడ, మార్చి 15 ప్రభాతవార్త** మిర్యాలగూడ మండలం జంకుతండా శివారు ఇండస్ట్రీయల్ ఏరియాలో గల ఖాళీ ప్రదేశంలో కొంతమంది పేకాట అడుతున్నారనే సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. ఈ దాడుల్లో ఐదుగురు వ్యక్తులు అందర్‌బహార్ పేకాటఅడుతుండగా పట్టుకొని వారి వద్ద నుండి రూ.3500 నగదు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐలక్ష్మయ్య పేర్కొన్నారు.

## మూడు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

–మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య



**మిర్యాలగూడ, మార్చి 15 ప్రభాతవార్త** మిర్యాలగూడ పట్టణ పరిధిలోని నందిపహాడ్ గ్రామ సమీపంలో అక్రమంగా అటోలో తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నటు మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం రాత్రి సమయంలో పెట్రోలింగ్ చేస్తుండగా అటోలో అక్రమంగా తరలిస్తున్న మూడు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. ఈ అక్రమ బియ్యం రవాణపై డ్రైవర్‌ను నిలదీయగా తరలింపు చేస్తున్న అంధ్రప్రదేశ్ పిడుగురాళ్లకు చెందిన కట్టా శ్రీనివాస్‌రావు వ్యాపారికి చెందినట్లు గుర్తించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మయ్య పేర్కొన్నారు.

## ఉచిత ఆక్యుపంచర్ వైద్య శిబిరం

*చిట్యాల, మార్చి 15, ప్రభాతవార్త*



పట్టణంలోని కనకదుర్గ అమ్మ వారి దేవాలయం వద్ద శనివారం హైదరాబాదుకు చెందిన వైద్యులు ఉచిత ఆక్యుపంక్చర్ వైద్య శిబిరం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వేముల వీరేశంను వైద్యులు చేనేత శాలువాతో సత్కరించారు. భారతీయ ఆక్యుపంక్చర్, నేచు రోపతి విధానం ద్వారా నాడిని బట్టి రోగ నిర్ధారణ పరీక్షలు జరిపారు. వ్యాధి మూల కారణమేమిటో రోగులకు తెలియజేశారు. వైద్యులు సబ్బం నరేందర్, వెంకటరెడ్డి, ప్రతిమ, శ్రీలత, సోనం, రేణుక, నరేష్ శిబిరంలో పాల్గొన్నారు.

## జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలని ర్యాలీ,

*భువనగిరి రూరల్ మార్చి 15 ప్రభాతవార్త:*

మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకుండ్ల జగదీశ్ రెడ్డిపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని నిరసిస్తూ శనివారం పట్టణ కేంద్రంలో నిరసన ర్యాలీ, ప్రిన్స్ చౌరస్తాలో సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ శాసనసభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజల పక్షాన ప్రజా గొంతుకై తనదైన శైలిలో రైతుల కోసం తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి గలం విప్పుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కక్షగట్టి ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయడం హేయమైన చర్య అని,సస్పెన్షన్‌పై ఫ్లోర్ లీడర్ల అభిప్రాయం కానీ, బీఆర్ఎస్ పార్టీ తరఫున వివరణ కానీ, సస్పెన్షన్‌కు గురైన సభ్యుని వివరణ కానీ తీసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం పట్ల,సస్పెన్షన్‌పై నిర్ణయాన్ని పునఃపరిశీలించి, ఎత్తివేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ రైతు సమన్వయ అధ్యక్షులు కొలుపుల అమరేందర్, నోముల పరమేశ్వర్



రెడ్డి, ఏనబోయిన ఆంజనేయులు, ఎడ్ల సత్తి రెడ్డి, సుబ్బురు బీరు మల్లయ్య, అతికం లక్ష్మీ నారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, మండల అధ్యక్షులు జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, నిల ఓం ప్రకాష్,అడ్వకేట్ సామ రాజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, చిందాం మల్లికార్జున్, ఇటబోయినా గోపాల్, తుమ్మల పాండు, సిరిపంగా సుభాష్, అందే శంకర్, బాబులు, అంజాద్, కటిక జంగయ్య, నక్కల చిరంజీవి యాదవ్, వీరేశ్ యాదవ్,జిల్లా నాయకులు కుతాడి సురేష్, వల్లపు విజయ్, దండ బోయిన బాలరాజు, దోసపాటి హరీష్, ఇర్ఫాన్, మోతె మనోహర్, నాగారం నరేష్, వెంకటేష్ ,ఆనంద్, ఉన్నారు.

## పట్టాలు ఇచ్చిన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

*భువనగిరి రూరల్ మార్చి 15 ప్రభాతవార్త:*

భువనగిరి మండల పరిధిలోని చీమలకొండూరు గ్రామంలో ఆనాటి ప్రభుత్వం ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు సర్వేనెంబర్ 252 లో 36 ప్లాట్లు ఇచ్చారని వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసి ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా శనివారం చీమలకొండూరు శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను అధ్యయనం చేశారు.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ 1999లో ఆనాటి ప్రభుత్వం సర్వేనెంబర్ 252లోని రెండు ఎకరాల భూమిని 36 మంది నిరుపేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేశారని, పేదలు నేటికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఇల్లు నిర్మాణం చేసుకోలేకపోయారని, గత ప్రభుత్వము డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి ఇస్తామని చెప్పి 10 సంవత్సరాలు ఇండ్లు నిర్మించకుండా కాలయాపన చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాట్లు ఉన్న ప్రతి ఒక్కరికి 15 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి




ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీసీ రోడ్డు లేక అ వార్డులో 30 కుటుంబాలు గత 25 సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సిసి రోడ్డు నిర్మించాలని కోరారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుబాట కార్యక్రమంలో ప్రజలు పాల్గొని సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, శాఖ కార్యదర్శి బోడ ఆంజనేయులు, సిపిఎం నాయకులు, గ్రామ ప్రజలు పల్లెర్ల వినోద్, నార్కాడపు గోపాల్, జంగంపల్లి రాములు, నార్కాడపు స్వామిపాల్గొన్నారు

## జగదీశ్వర్ రెడ్డి సస్పెండ్ పై బీఆర్ఎస్ నిరసన

*బీబీనగర్, మార్చి 15 ప్రభాతవార్త*

:ప్రభుత్వం వైఫల్యాలు ఎత్తి చూపినందుకే మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం సిగ్గుచేటు అని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని పోచంపల్లి చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని జగదీశ్వర్ రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బడ్జెట్ సెక్షన్ పూర్తయ్యేదాకా సస్పెండ్ చేయడం మంచి పద్ధతి కాదని, ప్రజా సమస్యలపై ఘనమెత్తుతున్న ప్రతిపక్ష పార్టీ నేతల గొంతు నొక్కేందు కు రేవంత్ రెడ్డి సర్కారు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అసెంబ్లీలో వేదికగా జగదీశ్వర్ రెడ్డి ఎండ గట్టిన వైన్యాన్ని జీర్ణించుకోలేకనే ఆయనను సభ నుండి సస్పెండ్ చేశారని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజా క్షేత్రంలో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. వెంటనే జగదీశ్వర్ రెడ్డిని సభల్లోకి అనుమతి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాదె



కవిత నరేందర్ రెడ్డి, బీబీనగర్ మాజీ సర్పంచ్ మల్ల గారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరమ్ మాజీ అధ్యక్షులు గోరుకంటి బాలచందర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల అశోక్, బీఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కినగేష్, గెగ్గలపల్లి పురుషోత్తం రెడ్డి, తంతరఫలి అంజయ్య గౌడ్, కొంతం లింగయ్య గౌడ్, కొంత భాస్కర్ గౌడ్,గుదే శ్రీశైలం, రాపర్తి రామకృష్ణ, ఎండి మిట్టు, మాజీ డైరెక్టర్ చీరా ఐలయ్య, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సోమరం శంకర్,సోము రమేష్, డబ్బుకారి రాజేశ్వర్, పశ్చిమట్ల వంశి గౌడ్, మునుకుట్ల సత్యనారాయణ గౌడ్, బుయ్య కిషోర్ గౌడ్, అల్వాల కాటం, ఆల్వ లింగారెడ్డి,జక్కి నరసింహ్మ, రాగి జగదీష్, పోట్టినగారి శివ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కృషి

*గుండాల,మార్చి15 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని టీయూ డబ్లు జే ఐ జె యూ కౌన్సిల్ నెంబర్ వెల్మినేటి జహంగీర్ అధ్వర్యంలో సభ్యత్వ నమోదు నిర్వహించారు.అనంతరం నూతన ఐ జే యు మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడుగా దాసగని చంద్రయ్య,ప్రధాన కార్యదర్శిగా పొన్నగాని యాదగిరి,కార్యదర్శిగా ఆవుల సాయి ప్రసాద్,ఉపాధ్యక్షుడిగా పులి నర్సయ్య కోశాధికారిగా బబ్బురి నాగరాజులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పురుగుల మల్లేష్,మలిపెద్ది ప్రభాకర్ రెడ్డి, అట్ల మల్లారెడ్డి,నేవురి వెంకట్ రెడ్డి,గోపాల్దాస్ స్వామి, బొమ్మగాని రాజు,పురుగుల మల్లయ్య,జవ్వాజి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

*ఆత్మకూరు(ఎం) మార్చి 15 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో కొండపల్లి ముత్యాలు ఇంటి దగ్గర నుండి వనం చంద్రయ్య ఇంటి వరకు ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు రూ.5 లక్షల రూపాయలతో నిర్మించే సీసీ రోడ్ పనులను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్, నాయకులు కొండపల్లి ముత్యాలు, మొలుగు ఉపేందర్, పెద్దిటి అంజిరెడ్డి, దొంతరబోయిన భాస్కర్, మజ్జిగ రవీందర్, బద్దుల వెంకన్న, ధీగోజు సురేంద్రచారి,పోలేపాక గణేష్, కొండపల్లి సాంబ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి వార్త



## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు అందజేత

*బీబీనగర్, మార్చి 15 ప్రభాతవార్త:*



పడమటి సోమవారం గ్రామంలో గల 10వ తరగతి విద్యార్థులకు దాసన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఫౌండేషన్ చైర్మన్ తంతరపల్లి ప్రదీప్ కుమార్ గౌడ్ పరీక్ష కిట్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు 2500, మొదటి ర్యాంక్స్ సాధించిన విద్యార్థులకు 5000 రూపాయలు బహుమతులను అందజేయన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆల్వ భాస్కర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల దగ్గర ఉన్న డంపింగ్ యార్డ్ ను తరలించాలి

*బీబీనగర్, మార్చి 15 ప్రభాతవార్త:*




కేంద్రం పరిధిలోని లిప్రెసి కాలనీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర ఉన్న డంపింగ్ యార్డును ఇక్కడి నుండి వెంటనే తరలించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం సిపిఎం ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమంలో భాగంగా లిప్రెసి కాలనీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర ఉన్న డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ఇండ్లకు ఆనుకొని ఉన్న డంపింగ్ యార్డ్ వల్ల లిప్రెసి కాలనీ ప్రజలు దుర్వాసనతో అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. రానున్న కాలంలో నిర్మాణమై ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి వచ్చే ప్రజలకు కూడా తీవ్రమైన అసౌకర్యం కలుగనున్నదని అన్నారు. ఇక్కడి నుండి డంపింగ్ యార్డ్ ను తరలించి ఈస్ట్ సిటీ లోని సర్వే నెంబర్ 42 లో గల 16 ఎకరాల ప్రభుత్వ భూమిలోకి గాని, పెద్ద కంచె లోకి గాని మార్చాలని సూచించారు. విషయంపై స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్ దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.హరికృష్ణ శ్రవణ్ కుమార్, మామిడి లక్ష్మణ్, కత్తెర చంద్రకళ, మహేష్, పందుల సీతమ్మ, అంజలి, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీరు తరలించేందుకు చర్యలు తీసుకోవాలి

*బీబీనగర్, మార్చి 15 ప్రభాతవార్త:*

మండలంలోని రాయరావుపేట గ్రామానికి చెందిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నీరు నిలువున్న ప్రాంతాన్ని శనివారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. మురుగునీరు నిలువ ఉండడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మురుగు నీరు తరలించేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావును రాయరావుపేట గ్రామ మాజీ సర్పంచ్ బొర్ర సంతోష రమేష్ కోరారు. వీలైతే కలెక్టర్ ప్రత్యేక నిధుల నుంచి నిధులు మంజూరు చేసి మురుగునీరు తరలించేందుకు సహకరించాలని వినతి పత్రంలో కోరారు. మురుగునీరు తరలించేందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యర్కల కృష్ణ, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు ఉన్నారు.

# బహుజనులకు ఆరాధ్యుడు కాన్షీరాం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా. బెల్లి యాదయ్య

**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 15** శనివారం రోజు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర వాణిజ్య శాస్త్ర విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన కాన్షిరాం జయంతి మరియు ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పేరున అగ్రవర్ణాలు రాజ్యం చెలాయించడం ఎంత మాత్రం సమంజసం కాదని, ఓట్ హమారా రాజ్ తుమారా నహీచలేగా నహీచలేగా నినాదంతో నిమ్నవర్గాలకు రాజ్యాధికారంలో సరియై భాగస్వామ్యం కోసం పరితపించి బహుజన్ సమాజ్ పార్టీ స్థాపనతో దేశ రాజకీయాల్లో సమూలమైన మార్పులకు కృషిసల్పిన కాన్షీరాం గొప్ప రాజకీయ సంస్కర్త, ఆరాధ్యుడు అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా. బెల్లి యాదయ్య అన్నారు. కాన్ష అధ్మార్కెట్లో వస్తుసేవలను కొనుగోలు చేస్తున్నపుడు చెల్లించిన ధరకు సరిపడిన నాణ్యతను పొందే హక్కు ప్రతి వినియోగ దారుడికి ఉందని, వస్తుసేవల్లో నాణ్యత లోపిస్తే న్యాయస్థానాలను ఆశ్రయించి తగు నష్టపరిహారం పొందవచ్చునని, సామాన్య ప్రజలు శ్రేష్టమైన వస్తుసేవలను పొందేందుకు కామర్స్ విద్యార్థులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రధానాచార్యులు అన్నారు. కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన స్థానిక ప్రభుత్వ ప్లీడర్ గరిగంటి ఓంకార్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు భారత రాజకీయాల్లో అరుదైన నాయకుడు కాన్షీరాం జయంతిని, వినియోగ దారుల హక్కుల దినోత్సవాన్ని నిర్వహించడంఅభినందనీయమని, విద్యార్థులు పైచదువులు చదివి గొప్పస్థాయికి చేరుకోవాలని కోరారు. కాన్షీరాం రాజకీయ ప్రస్థానం గురించి



అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, వినియోగ దారుల హక్కుల గురించి అసిస్టెంట్ ప్రొఫెసర్ కె. హరిప్రత్యేక ప్రసంగం చేశారు. కార్యక్రమానికి ఐక్యూఏసి కోఆర్డినేటర్ శ్రీనివాసాచారి సమన్వయకర్తగా వ్యవహరించగా అధ్యాపకులు శ్రీనివాస్, శంకర్, నర్సింహాచారి, శ్రీను, శివశంకర్, సతీష్, కార్యాలయ సిబ్బంది వెంకన్న సయ్యద్ సుదర్శన్ కార్తీక్ విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కాన్షీరాం జయంతి, వినియోగ దారుల హక్కుల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచనపోటీలలో విజేతలైన పదిమంది విద్యార్థులకు అతిథి ఓంకార్ చేతుల మీదుగా ప్రధానాచార్యులు నగదు పారితోషికాన్ని అందజేశాచారు. కాన్షీరాం స్ఫూర్తితో న్యాయ శాస్త్రం చదివి వృత్తిలో రాణిస్తున్న ఓంకార్ ను కళాశాల తరఫున ప్రధానాచార్యులు అధ్యాపకులు ఘనంగా సన్మానించారు.

# వెనుకబడిన విద్యార్థులకు ఏఐ డిజిటల్ విద్య ఉపయోగకరం

మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్

**చిట్యాల రూరల్, మార్చ్ 15, ప్రభాతవార్త :** అభ్యసన సామర్థ్యాలను సాధించడంలో వెనుకబడిన విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డిజిటల్ విద్య చాలా ఉపయోగకరమని మండల విద్యాధికారి (ఎంఈవో) పానుగోత్ సైదానాయక్ సూచించారు. చిట్యాల మండలం నేరడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డిజిటల్ విద్యను ఆయన శనివారం ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఎంఈవో పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల అభ్యసన మరింత ఆకర్షణీయంగా, ఇంటరాక్టివ్‌గా నిర్వహించడానికి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మెరుగ్గా సహకరిస్తుందన్నారు. ప్రతీ విద్యార్థి ఏఐ డిజిటల్ విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాబోయే విద్యా సంవత్సరంలో అనుసరించాల్సిన ప్రణాళికలను ఉపాధ్యాయులు, తల్లి



దండ్రులకు తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి రామ్మోహన్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయురాలు గోగికార్ మాధవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. నాగరాజు, ఉపాధ్యాయులు హేమలత, రంగా రామ లింగయ్య, లింగ స్వామి, తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

*చిట్యాల రూరల్, మార్చ్ 15, ప్రభాతవార్త :*

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని రెండో వార్డుకు చెందిన రూపని ఇద్దమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆమె కుటుంబ సభ్యులు శనివారం ఆగ్రామంలోని తన నివాసంలో నిర్వహించిన దశదినకర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహా గౌడ్ ఆపార్టీ శ్రేణులతో కలిసి హాజరై ఇద్దమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు చీమల వీరేశం యాదవ్, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, శ్రీశ్రీశ్రీ పార్వతీ శంభులింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఆరూరి నరసింహ, మాజీ వార్డు సభ్యులు కాటం సత్తయ్య, అంశల సత్తయ్య, అంతటి శోభ వెంకటేష్,



సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుర్కంటి నర్సిరెడ్డి, దేశబోయిన మల్లేష్, పబ్బు గిరి ప్రసాద్, గుర్రం జంగయ్య, ముడుపు యాదిరెడ్డి, చిట్యాల మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు అంశల శ్రవణ్ కుమార్, ఉంగరాల పటేల్, రూపం నంద కృష్ణ, దొండ యాదయ్య, చెరుకు నాగరాజు, ఆరూరి పాండు, ఒర్సు భిక్షమయ్య, బైకాని స్వామి, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరానికి హాజరైన జిల్లా పశు వైద్య అధికారిజి.వి. రమేష్

**చందుపట్ల ప్రభాతవార్త మార్చి 15** నకిరేకల్ మండలంలోనిచందుపట్ల గ్రామంలో నిర్వహించిన పశు వైద్య శిబిరానికి హాజరై పశువులకు గొర్లకు నట్టల మందు క్యాల్షియం మినరల్స్ మందులను పంపిణీ చేసిన జిల్లా పశువైద్యాధికారి జి వి రమేష్ ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మీ ్మ వెంకన్న పాల్గొని ఇంత పెద్ద గ్రామంలో డాక్టర్ లేక రోగాలు వచ్చిన పశువులకు గొర్లకు సరైన టైంలో చికిత్స అందకపోవడంతో పాడి రైతులు ఇబ్బందులకు గురవుతూ నష్టపోతున్నారని జేడీ కి వివ రించగా వెంటనే స్పందించి గ్రామంలో తాత్కాలికంగా వెటర్నరీ అసిస్టెంట్ ను నియమించడంతోపాటుగా అతి త్వరలో రెగ్యులర్ వెటర్నరీ అసిస్టెంట్ ను నియమిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మంగలి పల్లి, నోముల గ్రామాల డాక్టర్లు రవికుమార్, రామ్ రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ సైదమ్మ, గోపాలమిత్ర వారు విజయ్ కుమార్, సతీష్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం నాయకుల సంతాపం

*చిట్యాల, మార్చి 15, ప్రభాతవార్త*

పట్టణానికి చెందిన రైస్ మిల్లు డ్రైవర్ పన్నాల మోహన్ రెడ్డి అనారోగ్యం కారణంగా మరణించటం పట్ల సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తీవ్ర సంతాపం తెలిపారు. శనివారం మోహన్ రెడ్డి మృతదేహం పై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ, బొబ్బలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, ఏళ్ల మారయ్య, గోధుమగడ్డ వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, మేకల పెంటయ్య, సిలివేరు యాదయ్య, బెల్లి కృష్ణయ్య, శేఖర్ రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# దేవాలయ అభివృద్ధికి కృషి

: ఎంఎల్ఏ వేముల వీరేశం

*చిట్యాల, మార్చి 15, ప్రభాతవార్త*



కనకదుర్గ అమ్మవారి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం ఆలయ 22వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనకు దేవాలయ పూజరులు, ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఘన స్వాగతం పలికారు. అంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా దుర్గా హోమంను వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ మాజీచైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, వనమా వెంకటేశ్వర్లు, మెడిశెట్టి ఉమ శంకర్, ఎద్దులపురి కృష్ణ, అర్చకులు వాసుదేవ శర్మ, డైరెక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేశం వరకాంతం నర్సిరెడ్డి, రుద్రారపు లింగయ్య, జిట్టా సాయిలు, వనమా నిఖిల్ కుమార్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పంపిణీ.

*కేతేపల్లి( నకిరేకల్) ప్రభాతవార్త మార్చి 15*



(సత్యం) ఫౌండేషన్ ఉద్దేశం పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించడము..“ ఇంటి దగ్గర ఎలాంటి వసతి లేకుండా ఉండి చదువు కు దూరంగా ఉండే పేద పిల్లలకు దీళీళి (సత్యం) ఫౌండేషన్ వారిని చదువుకు దగ్గర చేర్చుతున్నది అని ఫౌండేషన్ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు .అందులో భాగంగా శనివారం కేతేపల్లి మండలంలోని అన్ని గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో ప్యాడ్లు, పెన్నుల పంపిణీ చేయడం జరిగింది. నకిరేకల్ మండలంలో నోముల, తాటికల్, గ్రామాలలో కూడా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. పేద విద్యార్థిని విద్యార్థులకు ఎల్లప్పుడూ ఇలాగే సహాయాలు అందించాలి అని లీ.ని.వీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో హనుక్, దుబ్బ మధు, చెరుకు రోశయ్య, దుర్గం సైదులు, వెంకన్న, కరుణాకర్, ఆనంద్, రాచకొండ శివ, జిల్లా సంతోష్. తదితరులు పాల్గొన్నారు.

# ఓటరూ జాబితా మార్పులు, చేర్పులకు రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘానికి సహకరించాలి

అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 15** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఓటరూ జాబితా తయారీలో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులు,చేర్పులు, తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలన్న ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అనుమతితో శనివారం ఆయన తన చాంబర్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.అన్ని రాజకీయ పార్టీలు బూతు స్థాయి ఏజెంట్లను వెంటనే నియమించాలని అదనపు కలెక్టర్ కోరారు. జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో కలిపి 1812 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక ఏజెంట్ చొప్పున రాజకీయ పార్టీలు ఏజెంట్లను నియమించినట్లయితే ఓటరూ జాబితా తయారి సందర్భంగా ఎలాంటి తప్పులు లేకుండా, స్వచ్ఛమైన ఓటరూ జాబితాను తయారు



చేయవచ్చని ,అందువల్ల ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి తక్షణమే బూతు స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. అలాగే పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 లన్నింటిని ఈనెల 21 లోపు పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో రాజకీయ పార్టీలు సైతం సహకరించాలని కోరగా, ఓటరు జాబితా సవరణపై స్వీకరించిన వివిధ రకాల ఫారాల పరిష్కారంలో ప్రత్యేకించి చనిపోయిన, ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి మారిన ఓటర్ల పేర్లను జాబితా నుండి పూర్తిగా తొలగించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశం మేరకు దీనిపై తగు చర్య తీసుకుంటామని అదనపు కలెక్టర్ వారికి తెలియ జేశారు .ఈ సమావేశంలో జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పెండింగ్లో ఉన్న ఫారాలు, బూతుస్థాయి ఏజెంట్ల నియామకం, తదితర అంశాలపై సమీక్షి ంచారు. ఈ సమావేశానికి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున అశోక్, బిఆర్ఎస్ తరఫున పిచ్చయ్య, బిజెపి నుండి లింగస్వామి, సిపిఎం నుండి నర్సి రెడ్డి, ఎంఐఎం పార్టీ నుండి రజివుద్దీన్, ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున హన్సి, నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి తదితరులు ఈ సమావేశాలు హాజరయ్యారు

# మండల విద్యాధికారులపై చర్యలు తీసుకోవాలి

మండల ప్రధాన కార్యదర్శి ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ...ఎంఈవోలు

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వైనం

ఒక సంఘానికి అనుకూలంగా వ్యవహరించడం నేరమంటున్న ...ఉపాధ్యాయ సంఘాలు

ఎంఈవోలు,స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్పై చర్యలు తీసుకోవాలని ...టిఎస్ యుటిఎఫ్ డిమాండ్





**చింతపల్లి,15మార్చి,ప్రభాతవార్త:** ఒక ఉపాధ్యాయ సంఘానికే అనుకూలంగా వ్యవహరిస్తున్న చింతపల్లి,మర్రిగూడ మండల విద్యాధికారులు (ఎంఈవో)లను,విటి నగర్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ను వెంటనే సస్పెండ్ చేయాలని పలు ఉపాధ్యాయ సంఘాలు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశాయి.

చింతపల్లి మండలంలోని వీటి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఒకవైపు పదవ తరగతి విద్యార్థులు స్పెషల్ క్లాసెస్ స్టడీఅవర్లో చదువుతున్న సమయంలో మండల పిఆర్టియు ప్రధాన కార్యదర్శిగా బసవరాజు శ్రీనివాస్ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులను పర్యవేక్షించే సిబ్బంది ఏ సంఘానికి అనుకూలంగా వ్యవహరించ డమన్నది ప్రాథమిక అంశం. ఎంఈవోలు,స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు ఒక సంఘానికి అనుకూలంగా వ్యవహరిస్తే, మిగిలిన సంఘాల ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత ఉండదన్నది ఉపాధ్యాయ సంఘాల ఆరోపణ.ఈ నిబంధలను కాదని చింతపల్లి, మర్రిగూడ ఎంఈవోలు. విటి నగర్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పిఆర్టియు సంఘం నిర్వహించిన కార్యక్రమంలో ఎలా పాల్గొంటారని టిపియుఎస్,టిఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. కొంతమంది ఉపాధ్యాయ సంఘాల నేతలతో చింతపల్లి మండలం లోని విద్యా వ్యవస్థ నాశనమవు తుందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించి పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని పలు ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నారు.

### అధికారులపై చర్యలు తీసుకోవాలి:

**..సిలువేరు నారాయణ,టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు**



చింతపల్లి మండలంలో పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం నేత ప్రమాణస్వీకార కార్య క్రమంలో పాల్గొన్న చింతపల్లి,మర్రిగూడ ఎంఈవో, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్పై కఠిన చర్యలు తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు సిలువేరు నారాయణ డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలలో ఒక సంఘం నేత ప్రమాణస్వీకార కార్యక్రమానికి అధికారులు అనుమతిని ఎలా ఇచ్చారని ఆయన ప్రశ్నించారు.నిబంధనలకు విరుద్ధంగా ఒక ఉపాధ్యాయ సంఘానికి అనుకూలంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

చిట్యాల రూరల్, మార్చ్ 15, ప్రభాతవార్త : పేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు శనివారం నిర్వహించిన ధర్నాలో వారు పాల్గొని మాట్లాడారు. పేదలకు ఇళ్ల స్థలాలను ఇచ్చేందుకు అప్పటి ప్రభుత్వం రైతుల నుండి భూమి కొనుగోలు చేసి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు పంపిణీ చేసింది లేదు.. పట్టాలు ఇచ్చింది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో కుళాయిల ద్వారా కృష్ణా జలాలు సరఫరా చేయలేదని తెలిపారు. విద్యుత్ లోవోల్టేజీ సమస్య తీవ్రంగా ఉన్నందున గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరైన నాయకులకు సఖ్యత లేకపోవడంతో నిర్మాణం పనులు నిలిచిపోయాయని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కారోబార్ రుద్రారపు వెంకన్నకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు కోనేటి రాములు, రూపని ఇద్దయ్య, శిరసు హన్మంతు, గ్రామశాఖ కార్యదర్శి వీరమళ్ళ వెంకటేష్, దేశపాక ఐలయ్య, రుద్రారపు పార్వతమ్మ, జయమ్మ, చంద్రయ్య, శంకరయ్య, లోడె యాదగిరి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ




## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాం వద్ద భద్రతను నిరంతరం కొనసాగించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ ప్రభాతవార్త మార్చి 15** ప్రతినెల ఈవీఎం గోదాం తనిఖీలో భాగంగా శనివారం ఆమె రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదామును తనిఖీ చేశారు. వారి సమక్షంలోనే ఈవీఎం గోదాం సీల్ తెరిపించి లోపల భద్రపరిచిన ఈవీఎంలను తనిఖీ చేశారు. ఎప్పటిలాగే భద్రత నిరంతరం ఉండాలని అధికారులను ఆదేశించారు.వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచేందుకు దోహదం: డీఈవో



**హాలియా, ప్రభాతవార్త, మార్చి 15:** ఏఐఎక్స్ఎల్ టెక్నాలజీ తో విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచేందుకు దోహదపడుతుందని జిల్లా విద్యాధికారి బిక్షపతి అన్నారు. శనివారం అనుముల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లిలో ఏఐఎక్స్ఎల్ ల్యాబ్ ను ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీ తో కూడిన కృత్రిమ మేథ ను ఉపయోగిస్తూ ఏ ఎక్స్ ఎల్ ల్యాబ్ ల ద్వారా ఆయా విద్యార్థులలో కనీస సామర్థ్యముల ను పెపొందించాలని ప్రభుత్వం ఇటీవలే నిర్ణయించిందనీ, అట్టి ప్రక్రియపై ఈనెల 12న సంబంధిత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, అనుసంధానంగా వున్న ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయు లక మండల విద్యాధికారులకు జిల్లాస్థాయిలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. 3,4,5 తరగతులలోని సి గ్రేడ్ పిల్లలను గుర్తించి ప్రతి విద్యార్థికి కూడా పీరియడ్ కి 20 నిమిషాల చొప్పున వారానికి భాష అంశాలలో రెండు పీరియడ్లు, గణితం నందు రెండు పీరియడ్లు కేటాయిస్తూ టైం టేబుల్ ను రూపొందించాలని, టైం టేబుల్ ప్రకారం తరగతులు నిర్వహించాలని ఇందుకోసం పాయింట్ టీచర్ సేవలు వినియోగించుకోవాలన్నారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సహకరిస్తూ సాధ్యమైనంత ఎక్కువ మంది విద్యార్థులు ప్రయోజనం పొందే విధంగా చూడాలని కోరారు కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారులు రామచంద్రయ్య , రవీందర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, దాస వెంకన్న, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. జె. నిర్మల, పాయింట్ టీచర్ ఓ. సరిత, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలి...



*కోదాడ, మార్చి 15, ప్రభాతవార్త:* కోదాడలో శనివారం నుండి మూడు రోజులపాటు జరిగే పెన్షనర్ల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను పెన్షనర్లు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య కోరారు. శనివారం స్థానిక పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రస్థాయిలో పెన్షనర్లకు క్రీడా,సాహిత్య, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నేడు ప్రారంభోత్సవానికి రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నల్లగొండ పార్లమెంటు సభ్యులు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, ఆల్ ఇండియా పెన్షనర్స్ సమైక్య జనరల్ సెక్రటరీ సుధాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగన్న, సంఘ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 500 మంది పెన్షనర్లు క్రీడా పోటీల్లో పాల్గొంటారని జిల్లాలోని పెన్షనర్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బోల్లు రాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, అక్కిరాజు వెంకట్రావు,కార్యదర్శి రఘువర ప్రసాద్, ప్రచార కార్యదర్శి వీరబాబు, ఖలీల్ అహ్మద్, జార్జి,చంద్రశేఖర్, సోమయ్య, వరప్రసాద్, పూర్ణచంద్రారెడ్డి,రాజు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ

*నడిగూడెం, మార్చి 15, ప్రభాతవార్త:*



నడిగూడెం పోలీస్ స్టేషన్ ను ఇటీవల జిల్లాకు నూతన ఎస్పీగా వచ్చిన కే నరసింహ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ దస్త్రాలను, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. కేసుల పని మీద స్టేషన్ కు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, అందుబాటులో ఉండి సేవలందించాలని సిబ్బందికి సూచించారు.వారితో వెంట మునగాల వలయాధికారి రామకృష్ణారెడ్డి, నడిగూడెం, మునగాల ఎస్ఐ లు అజయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐలు మన్సూర్, జగన్నాథం, హెడ్ కానిస్టేబుల్ లావణ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ల్యాబ్స్ ను ఉపయోగించుకోవాలి

*నడిగూడెం, మార్చి 15, ప్రభాతవార్త:*

నడిగూడెం మండలంలో వల్లాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో సాంకేతిక విద్యను అందించేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద శాంక్షన్ అయిన ల్యాబ్ లను మండల విద్యాధికారి బి ఉపేందర్ రావు శనివారం ప్రారంభించారు. ల్యాబ్స్ ను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సాంకేతిక విద్యపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీపీసీ చైర్మన్ వట్టికూటి సౌజన్య కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు జి.పద్మావతి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వనమా సత్యనారాయణ, సనత్ కుమార్, సిఆర్పి గురుస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు కరుణలత, నాగరాజు, మధుసూదన్ రెడ్డి, శ్రీలక్ష్మి మ,సుబ్బారావు, శంకర్, కోటిలింగం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## నాలుగు ఉద్యోగాలు సాధించిన సతీష

*చిలుకూరు మార్చి 15 ప్రభాతవార్త*



మండలంలోని నారాయణపురం పాలన్నారం గ్రామానికి చెందిన బూర సతీష్ నాలుగు ఉద్యోగాలు సాధించి. ఆదర్శంగా నిలిచాడు.గ్రూపు 4 లో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించి సూర్యాపేట కలెక్టరేట్ లో విధులు నిర్వహిస్తున్నాడు ఉద్యోగం చేస్తూనే గ్రూప్ 2 లో 206 ర్యాంకు గ్రూపు 3 లో 318 వ ర్యాంకు సాధించాడు వీటితోపాటు 2023లో రైల్వేలో కూడా ఉద్యోగానికి ఎంపిక అయ్యాడు వ్యవసాయ కుటుంబంలో పుట్టిన సతీష్ పదవ తరగతి వరకు నారాయణపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివాడు ఉద్యోగ సాధనలో తల్లిదండ్రుల కృషి సతీష్ తెలిపారు ఈ సందర్భంగా గ్రామస్తులు అతన్ని అభినందించారు.

## తరగతి గదే విద్యార్థి భవిష్యత్తును నిర్ణయిస్తుంది



*మునగాల మార్చి 15 ప్రభాతవార్త*

తరగతి గదే ప్రతి విద్యార్థి భవిష్యత్తును నిర్ణయిస్తుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు, శనివారం మండల కేంద్రంలో మోడల్ స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, కంబాక్సులు, పరీక్షా సామాగ్రి నీ ఆయన పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరీక్షల పట్ల విద్యార్థులు భయాన్ని వీడి ఒక ప్రణాళికాబద్ధంగా క్రమశిక్షణతో పుస్తక పఠనం సాగిస్తూ కృషి చేస్తే ప్రతి విద్యార్థి విజయం సాధిస్తారని అన్నారు. పాఠశాల దశలో ప్రభుత్వం అందిస్తున్న విద్య వసతిని విద్యార్థులు ఉపయోగించుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు . పూర్వకాలం నుండి ప్రభుత్వ ఉచిత విద్యా వసతి ఉపయోగించుకున్న ఎంతో మంది ఉన్నత స్థానాన్ని అధిష్టించి సమాజంలో గొప్ప వ్యక్తులుగా పేరు ప్రతిష్టలు గడిచారని తెలిపారు.ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది శివ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బూర .సైదయ్య గౌడ్ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

## చిట్యాల రామచంద్రం సంతాపసభ

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 15 ప్రభాతవార్త*



తెలంగాణ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ మనవడు చిట్యాల రామచం ద్రం దశదిన ఖర్మ, సంతాపసభ జనగామ జిల్లా పాలకుర్తిలో శనివారం నిర్వహించారు.ఈ కార్య క్రమంలో హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ధూళిపాల శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ చాకలి ఐలమ్మ స్ఫూర్తితో బిసి సంక్షేమం, హక్కుల ఉద్యమం ముందుకు తీసుకు వెళతామన్నారు. దివంగత రామచంద్రం చిత్రపటానికి ఈ సందర్భంగా పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిసి మహిళ అధ్యక్షురాలు గూడెపు దీప,బిసి సంఘం పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నర్సింహాచారి,రజక సంఘం నాయకులు దుగ్గి రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాల్టీ పరిధిలో సమస్యలు పరిష్కరించాలి



*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 15 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్యం మెరుగుపరిచి తాగునీటి సౌకర్యం, సిసి రోడ్లు నిర్మించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. శనివారం పట్టణంలోని 6వ వార్డులో ప్రజా సమస్యలు, పరిష్కార పోరుబాట పేరుతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ నీళ్లు సక్రమంగా రాక అనేక వార్డుల్లో పేద ప్రజలు తాగు నీటికి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ఎంతో మందికి పింఛన్లు,రేషన్‌కార్డులు రాక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్యం మెరుగుపరచాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పం గ వెంకటి,గణపారపు శ్రీను,ఇంటి తిరపయ్య,కారింగుల మిన్నమ్మ,సాయమ్మ,శీలం నాగమణి,సీతయ్య,పిట్టల బతకమ్మ,బాలెబోయిన అనసూర్య,తురక విజయబాబు, రమణ,సైదమ్మ, మామిడి పున్నమ్మ,దేశబోయిన కిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం రాష్ట్ర 3వ మహాసభలు జయప్రదం చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 15 ప్రభాతవార్త*



మార్చి 25 నుంచి 27 వరకు తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ పట్టణంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం 3వ మహా సభలను జయప్రదం చేయా లని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా 4వ మహాసభలను జెండా ఆవిష్కరించడంతోపాటు అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత అఖిల్‌కుమార్ అంజ న్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను అడ్డుకోవడానికి ప్రజలనుచైతన్యం చేయ డానికి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం చురుగ్గా పని చేయాలన్నారు. రాష్ట్రంలో సాగునీరు అందక ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని బాధిత రైతులకు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకు వచ్చిన జాతీయ వ్యవసాయ మార్కెట్ విధాన ముసాయిదా రైతాంగాన్ని నట్టేట ముంచే విధంగా ఉందని అది రద్దయ్యేంత వరకు పోరాడతామన్నారు. రుణమాఫీ, రైతుభరోసా, ఆత్మీయ భరోసా పథకాలను రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి కంబాల శ్రీనివాస్,కొప్పోజు సూర్యనారాయణ,మోరకొండ లక్ష్మయ్యలు అధ్యక్షత వహించగా నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు,ఎల్లావుల రాములు,కృష్ణారెడ్డి,గుండు వెంకటేశ్వర్లు, ధనుం జయనాయుడు,బొల్లు ప్రసాద్,పాపిరెడ్డి,దేవరం మల్లీశ్వరి, యల్లావుల ఉమలు పాల్గొనగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులుగా మూరగొండ లక్ష్మయ్య,కొప్పోజు సూర్యనారాయణలు, అధ్యక్షుడిగా దొడ్డా వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొల్లు ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా కంబాల శ్రీనివాస్,సహాయ కార్యదర్శిపాపిరెడ్డితోపాటు 27 మందితో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.

## ప్రజా సమస్యలపై పోరుబాట



*మునగాల మార్చి 15 ప్రభాతవార్త*

మునగాల మండలం పరిధిలోని కొక్కిరేణి, తిమ్మారెడ్డి గూడెం గ్రామాలలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచాలని గ్రామాలలో రేషన్ కార్డులు, ఇండ్లు వికలాంగుల, వితంతు వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామాలలో డ్రైనేజీ సమస్యలు, రైతుబంధు రైతు భరోసా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు .ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి నందిగామ సైదులు మండల కమిటీ సభ్యులు రేఖ .లింగయ్య, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు ములకలపల్లి ఝాన్సీ, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు చిన్న సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు ములకలపల్లి సైదులు, గ్రామ మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ రావులపెంట. వెంకన్న, బ్రహ్మం, సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ .శంబయ్య, డివైఎఫ్ఐ గ్రామ నాయకులు, మామిడి గురుమూర్తి, ఇంటూరి హుస్సేన్, మంద శ్రీరాములు పేరు బోయిన నాగలింగం, నూక లింగయ్య , రాంపంగు సైదమ్మ ,మేరీగ లక్ష్మి మ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం

*మునగాల మార్చి 15 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ముకుందాపురం లోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో హైదరాబాద్ చెందిన పోతుల. రామ్మోహన్ జన్మదినాన్ని పురస్కరించుకొని కూతురు నార్లంక .బాను మనోహర్ దంపతుల సహకారంతో వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంని కోదాడ పట్టణానికి చెందిన యలమంచిలి. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆడంబరాలకు పోకుండా నిరాదరణకు గురి అయిన ఎవరు లేని అనాధలకు ఇలా అన్నదానం చేసిన బాను మనోహర్ దంపతులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ ఆశ్రమానికి ఆర్థిక స్థోమత గల దాతలు ముందుకు వచ్చి ఆశ్రమానికి అండగానిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి నుండి విముక్తి పొందడమే లక్ష్యం .

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం

నేరేడుచర్ల మార్చి 15 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి నుండి విముక్తి పొందడమే లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం అన్నారు ఆయన శనివారం నేరేడుచర్ల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్ వి క్షయమిత్ర పౌష్టిక ఆహార సహాయ కార్యక్రమంలో భాగంగా భారతి రంగ ఆర్గనైజేషన్ వెల్ఫేర్ సొసైటీ సహకారంతో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ క్షయ వ్యాధి నుండి విముక్తి పొంది మంచి జీవనం కొనసాగించాలని కోరారు, రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి బలమైన ఆహారం అందించడానికి ఈ పౌష్టికాఆహారకిట్లుదోహదపడతాయన్నారు, క్షయ వ్యాధి చికిత్స కాలం 6 నెలలకు సరిపోను పౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు, చెడు వ్యసనాల ద్వారా, చెడు పదార్థాలను తీసుకోవడం ద్వారా పొగ తాగడం మత్తు పానీయాలు తీసుకోవడం వలనరోగ నిరోధక శక్తి లోపించి క్షయ వ్యాధి ప్రబలుతుందని పేర్కొన్నారు, జిల్లాలో వైద్యాధికారుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు, జిల్లాలో మందుల కొరత లేదన్నారు,ప్రోగ్రాం కోఆర్డినేటర్ నజియా మాట్లాడుతూ రోగ నిరోధక శక్తిని కోల్పోకుండా ఈ పౌష్టికాహార కిట్లు ఉపయోగపడతాయన్నారు, క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం చికిత్స కోసం జిల్లాకు సుమారు సంవత్సరానికి 80 లక్షల రూపాయలు వెచ్చిస్తుందన్నారు, సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 800 మంది క్షయ రోగులు ఉన్నట్లు వీరిలో 80 మందికి వైద్య సిబ్బంది పౌష్టికార కిట్లను ఇప్పటికే అందజేశారని తెలిపారు, భారతీ రంగ ఆర్గనైజేషన్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా జిల్లా వ్యాప్తంగా 540 మందికి నేడు నేరేడుచర్ల ,పెంచికల్ దిన్న, గరిడేపల్లి, కల్మలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 90 మందికి నేడు అందజేస్తున్నట్లు వివరించారు, గతంలో చికిత్స పొందుతున్న వారికి పౌష్టికాహారం కోసం ప్రభుత్వం నగదును అందజేస్తుందని ఇచ్చిన నగదును సక్రమంగా ఉపయోగించుకోకపోవడంతో నేరుగా పౌష్టికాహారాన్ని అందజేస్తున్నట్లు వెల్లడించారు, క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుని మందులను వాడి పౌష్టికాహారాన్ని తీసుకోవడం వలన క్షయ వ్యాధిని రూపుమాపవచ్చు అన్నారు, ఈ సమావేశంలో డిప్యూటీ డిఎం హెచ్ ఓ జయ మనోరి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పున్న నాగిని, బ్రౌజ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కే వెంకట శ్రీధర్, వాలంటీర్లు ఆనంద్ కుమార్ ,మట్ట శ్రీనివాస్, సిహెచ్ఓ శ్రీనివాస్, సూపర్వైజర్లు ధైద వెంకటేశ్వర్లు, ధనమ్మ, వైద్య సిబ్బంది జిఎం నరసయ్య, హరి సాగర్, ఆశాలు సునీత తులసి జానకమ్మ తదితరులు

# ఉదయం పొగ మంచు... మధ్యాహ్నం ఎండ తీవ్రత

## తల్లడిల్లుతున్న ప్రజలు

నేరేడుచర్ల మార్చి 15 ప్రభాతవార్త



ఉదయం పొగ మంచుతో నిండి చలి వాతావరణం మధ్యాహ్నం ఎండ తీవ్రతతో వేడిమితో కూడిన వాతావరణం నెలకొని ఉండడంతో ప్రజలు తల్లడిల్లుతున్నారు, తెల్లవారుజామున దట్టమైన పొగ మంచు వీధుల్లో రహదారుల్లో వ్యాపించి ఉండడం తో ఎదురెదురుగా వచ్చే వాహనాలను కనిపించక, చలితో కూడిన వాతావరణం ఉండడంతో వాహన చోదకులు పాదచారులు అసౌకర్యానికి గురవుతున్నారు, మధ్యాహ్న సమయంలో సూర్యుడు ప్రతాపాన్ని చూపిస్తూ 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతుండడంతో ఎండ వేడిమితో ప్రజలు అల్లాడిపోతున్నారు, ఇంకా పూర్తిగా వేసవికాలం రాకముందే మార్చి నెలలోనే ఎండ వేడిమి తీవ్రంగా ఉండడంతో మధ్యాహ్న సమయంలో గృహాల నుండి బయటకు రావడానికి బెంబేలెత్తిపోతున్నారు, దీంతో వ్యాపార సంస్థలు వాణిజ్య సంస్థలు వెలవెలబోతూ కనిపిస్తున్నాయి, మార్చి నెలలోనే ఈ విధంగా ఎండ ప్రభావం ఉండగా రానున్న ఏప్రిల్ మే నెలలో ఎండ తీవ్రత ఏ విధంగా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు, ఉదయం పొగ మంచుతో చలిగా ఉండడంతో రోజంతా సరిగా ఉంటుందని భావిస్తున్న ప్రజలకు మధ్యాహ్న సమయం అయ్యేసరికి ఎండవేడిమికి వేసవి తాపాన్ని తట్టుకోలేకపోతున్నామని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు, తమ అవసరాల కోసం మధ్యాహ్నం వీధిలోకి వెళ్లాల్సి రావడంతో త్రాగునీటికి, శీతల పానీయాలకు ఖర్చు చేయాల్సి వస్తుందని వినియోగదారులు పేర్కొంటున్నారు, ఆయకట్టలో ఇంకా వరి కోతలు సక్రమంగా ప్రారంభం కానప్పటికీ ఉష్ణోగ్రత లు పెరిగాయని పూర్తిస్థాయిలో వరి కోతలు పూర్తయి సాగర్ కాలువ నీరు బందు చేసిన తర్వాత ఎండ ప్రభావం ఇంకా తీవ్రంగా ఉంటుందని ఆందోళన చెందుతున్నారు

## ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ల్యాబ్ ప్రారంభం



గరిడేపల్లి,మార్చి15,ప్రభాతవార్త :

గరిడేపల్లి మండలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ల్యాబ్ను మండల విద్యాధికారి పానుగోతు చత్రునాయక్ శనివారం ప్రారంభించారు. జిల్లాలో మొత్తం 13 పాఠశాలలను ఎంపిక చేయగా, మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలు వెలిదండ, రాయినిగూడెం, గానుగబండలో ఈల్యాబ్లు ఏర్పాటు చేశారు. కృత్రిమ మేధ ల్యాబ్ ప్రారంభంతో విద్యార్థులకు ఆధునిక సాంకేతికతపై అవగాహన పెంపొందించేందుకు అవకాశం లబిస్తుందన్నారు. ఈసాంకేతిక విద్యార్థుల భవిష్యత్తుకు ఉపకరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కీతవారిగూడెం కాంప్లెక్స్ హెచ్ఎం ఎం. సువర్ణ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకయ్య, నాగమణి, పిచ్చయ్య, ఉపాధ్యాయులు చంద్రయ్య,పద్మ,బాల సైదిరెడ్డి,ఉపాధ్యాయులు జానకిరెడ్డి, సిహెచ్. వెంకటేశ్వరరావు, సిఆర్పిలు ఆర్. రామకృష్ణ, జి. వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు పోటు రామారావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

చింతలపాలెం ( ప్రభాత వార్త) మార్చి 15 :

అక్రమంగా ఇసుకను తరలిస్తే కటిన చర్యలు తప్పవని శనివారం ఎస్సై అంతిరెడ్డి అన్నారు.. శుక్రవారం సుమారు 10 గంటల సమయంలో ఇసుక ను సింగారం ఇసుక రీచ్ నుండి దొండపాడు గ్రామంకు ఇసుకను ట్రాక్టర్ ద్వారా అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి , దొండపాడు వద్ద తనిఖీ చేయగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టుబడినట్లు తెలిపారు..ఆ ట్రాక్టర్ ను స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉత్సాహభరితంగా ఎద్దుల పందెములు

మేళ్లచెరువు మార్చి 15 ప్రభాతవార్త



మండలంలోని వేపలమాదారం గ్రామంలో వేంచేసియున్న శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్యస్వామి కళ్యాణ మహోత్సవముల తిరునాళ్ల జాతర కార్యక్రమాల్లో భాగంగాశనివారం ఎద్దుల పందెములు, అనేక సాంస్కృతిక కార్య క్రమాలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాల్లో బోగాల మోహన్‌రెడ్డి,రామిశెట్టి శ్రీనివాస్,అమరనాయిని కొండల్‌రావు,సునిత బాలరాజు,మల్‌రెడ్డి కృష్ణారెడ్డి,పలిశెట్టి వెంకయ్య,కరె ్ర గురవారెడ్డి,సూరె కనకయ్య,సాదం కొండయ్య,బోగాల శివారెడ్డి,పోషబోయిన వెంకయ్య,పందిళ్లపల్లి గురవారెడ్డి,సాదం వెంకన్నతోపాటు భారీ సంఖ్యలో రైతులు,వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పశువుల కొష్టాల నిర్మాణములు 10 రోజుల్లో పూర్తి చేయాలి

మేళ్లచెరువు మార్చి 15 ప్రభాతవార్త




మండలంలోని కప్పలకుంట తండాలో శనివారం ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న పశువుల కొష్టాలను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామాలకు ఉపాధి హామీ నిధుల నుంచి 74 పశువుల కొష్టాలు మంజూరయ్యాయని అన్నారు. 10 రోజుల్లోపు లో 74 పశువుల కొష్టాల నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఏపివో కన్నెకంటి శైలజ,అల్లుబెల్లి సందీప్‌రెడ్డి,కొత్త ఉపేందర్‌తోపాటు గ్రామ పంచాయితీ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొనా న్నరు.




## 3 వ రోజుకు చేరిన ఎం ఆర్ పి ఎస్ నిరసన దీక్షలు



నేరేడుచర్ల మార్చి 15 ప్రభాతవార్త

ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నేరేడుచర్ల లో చేపట్టిన నిరసన దీక్షలు శనివారం మూడవ రోజుకు చేరుకున్నాయి ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇంజమూరి మల్లయ్య ఎంఎస్ పి జిల్లా నాయకులు ఎడవెల్లి చంద్రయ్య పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించి ఎబిసిడి వర్గీకరణ చట్టబద్ధత అయ్యేంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నియమకాలు చేపట్టకూడదన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ కుమార్ డప్పు కళామండలి అధ్యక్షులు దొరపల్లి వెంకటేశ్వర్లు పట్టణ అధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య పట్టణ ఉపాధ్యక్షులు వింజమూరు వెంకన్న పట్టణకార్యదర్శి శంకర్ వడ్లమూడి ఉపేందర్ మిడతపల్లి శ్రీను చిల్లపల్లి ఇరువు రవి మాతంగి శేఖర్ పెద్ద ముఠా నాయకులు మచ్చ వెంకన్న యంజమూరి ఈదయ యంజమూరి లక్ష్మయ్య ఇంజమూరు సోమయ్య మేడి శేఖర్ ఒగ్గు లింగయ్య కత్తి అనిల్ రాపోలు వెంకన్న నకరికంటి దానియేలు ఎడవెల్లి రాములు మాదిగ సామేలు సాయి ఒగ్గు సైదులు ు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ దీక్షలకు బీసీ హక్కుల సాధన సమితి మద్దతు

హుజూర్ నగర్ టౌన్, మార్చి 15, ప్రభాత్ వార్త :



తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల లో ఏ బి సి డి వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హు జూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్న రిలే దీక్షల దీక్షా శిబిరాన్ని బీసీ హక్కుల సాధన సమితి తెలం గాణ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ధూళిపాళ ధనుంజయ నాయు డు శనివారం ప్రారంభించి అనం తరం మాట్లాడుతూ గత 30 సం వత్సరాలుగా ఎస్సీ వర్గీ కరణ కోసం మందకృష్ణ మాదిగ నాయ కత్వంలో జరుగుతున్న అలుపెర గని ఎం ఆర్ పి ఎస్ పోరాటానికి బీసీ హక్కుల సాధన సమితి తన సంపూర్ణ సహకారం, సంఘీ భావం తెలియజేస్తుందని తెలిపా రు. మాదిగల న్యాయమైన డి మాండ్లు ప్రభుత్వం తక్షణమే ఆమోదం తెలపాలని, ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ శాస నసభ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీ కరణ బిల్లు బిసి లకు 42!! విద్య ఉద్యోగ ఉపాధి రంగాల్లో అలాగే స్థానిక సంస్థల రిజర్వేషన్లు కల్పిం చే బిల్లుకు ఆమోదముద్ర వేయా లని ఆయన ప్రభుత్వాన్ని కోరా రు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి లో ఇచ్చిన బిసి డిక్లరేషన్ లోని హామీలను అన్నీ అమలు చే యాలని ఆయన కోరారు. ఈ దీక్షా శిబిరంలో చింతిరాల నాగ య్య మాదిగ, మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు మాదిగ, ఎం జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఒగ్గు విశాఖ, మందా వెంకటేశ్వర్లు మాదిగ, గుండె పంగు బాబు మాదిగ, మీసాల శరత్ మాదిగ, రెడపంగు వెంకటేశ్వర్లు మాదిగ, మంద రవీందర్ మాదిగ, పల్లె క్రాంతి మాదిగ పాల్గొన్నారు

## ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం.

మఠంపల్లి మార్చి 15 ప్రభాతవార్త.

ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని హుజూర్నగర్ సీఐ జి చరమందరాజు అన్నారు శనివారం మంచా తండ గ్రామంలో సీసీ కెమెరాల వల్ల ఉపయోగం తదితర అంశాలపై ఎస్సై బాబు తో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు గ్రామానికి చెందిన బాబు నాయక్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఐదు సీసీ కెమెరాలు గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది సిఐ చరమంద రాజు మాట్లాడుతూ బాబు నాయక్ ముందుకు వచ్చి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించడం అర్పించదగ్గ విషయమని ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని అన్నారు సీసీ కెమెరాల ఏర్పాటు ఇదేవిధంగా కొనసాగిస్తే గ్రామంలోదొంగతనాలు అక్రమ రవాణా అత్యంత తొందరగా అరికట్టవచ్చని అన్నారు

## నాల్గవ రోజు ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

*తిరుమలగిరి మార్చి 15 ప్రభాతవార్త.*

తాసిల్దార్ కార్యాలయం తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు శనివారం నాటికి 4 వ రోజుకు చేరుకున్నాయితెలంగాణలో మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలిఎస్సీ వర్గీకరణ పూర్తి అయ్యేవరకు అన్ని రకాల ఉద్యోగ నియమాకాలు ఆపివేయాలి.ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను మాదిఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో చట్టం చేయాలని మరియు ఎస్సీ వర్గీకరణ జరగకుండా తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి ఉద్యోగ నియామకాలు చేపట్ట రాదని ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి నిరసన దీక్షలు 4వ రోజుకు చేరుకోవడం జరిగింది ఈ రోజు దీక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 32 లక్షల పైగా ఉన్న మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు



కల్పించాలని మరియు ఎస్సీ వర్గీకరణ జరగకుండా ఎలాంటి ఉద్యోగాలను నియామకం చేయవద్దని మరియు ఎస్సీ లను ఏబిసిడి నాలుగు గ్రూపులుగా విభజించాలని ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయబద్ధంగా అన్ని ఉపకులాలకు సామాజిక వెనుకబాటుతనం జనాభా నిష్పత్తి ప్రకారంగా రిజర్వేషన్లను వర్గీకరించాలని తెలిపారు.ఈరోజు దీక్ష కార్యక్రమంలో. వి హెచ్ పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వేముల వెంకన్న ఎమ్మార్పీఎస్ డప్పు కళాకారుల సంఘం మండల నాయకులు పత్తేపురం వెంకన్న వనగండ్ల రమేష్మరియు గద్దల అనుదీప్ మల్లె పాక అనిల్. బోడ సాయి పత్తేపురం అరుణ్. కోక వినయ్. ఇటుకల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## కటారి నరసిహా మృతి సిపిఎం పార్టీ కి తీరని నష్టం

*తిరుమలగిరి మార్చి 15 ప్రభాతవార్త*



. తిరుమలగిరి మండల కేంద్రంలోని సుందరయ్య కాలనీ శాఖ కార్యదర్శి కటారి నరస్నిహా శుక్రవారం జరిగిన రోడ్ ప్రమాదం లోమృతి చెందడం సిపిఎం పార్టీ కి తీరని లోటని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. శనివారం కటారి నరసింహ మృతదేహంపై ఎర్ర జెండా కప్పి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. కటారి నరసింహ యువజన సంఘం లో డివిజన్ కమిటీ సభ్యుడిగా ఉండి యువకులు ఎదుర్కొంటున్న సమస్యల మీద ముందుండి పోరాడినారని తిరుమలగిరి సుందరయ్య కాలనీ ఇండ్ల స్థలాల పోరాటంలోనూ పట్టాలు సాధించడానికి అగ్ర బాగాన ఉండి ప్రజల్ని కదిలించారని అన్నారు నరసింహ శాఖ కార్యదర్శిగా పార్టీ ప్రతిష్ట కోసం ఎనలేని కృషి చేసినారని వారి మృతి సిపిఎం పార్టీకి సుందరయ్య కాలనీవాసులకు తీవ్ర నష్టమని తెలిపారు.నరసింహా కు జోహార్లు అర్పించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడియం లింగయ్య,లక్షి ్మ,యాకయ్య, సోమన్న, గణేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కృతజ్ఞత సభను విజయవంతం చేయండి

*తిరుమలగిరి మార్చి 15 ప్రభాతవార్త.*



నేడు తుంగతుర్తి నియోజక కేంద్రలోని వ్యవసాయ మార్కెట్లోలో ఎస్ సి వర్గీకరణ చేసినందుకు, బిసి కుల గణన చేసినందుకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆధ్వర్యంలో ప్రభుత్వ కృతజ్ఞత సభ విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రెస్ కన్వీనర్ కందుకూరి లక్ష ్మయ్య శనివారం ఒక ప్రకటనలో కోరారు. సభకు ముఖ్య అతిథిలుగా మంత్రులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నల్గొండ పార్లమెంటు సభ్యులు క్నుదూరు రఘువీర్ రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, లు హాజరవుతారని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు, అధిక సంఖ్యలో హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ ని కలిసిన ఎంజియు విద్యార్థినేత నవీన్

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 15*

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ని మహాత్మాగాంధీ యూనివర్సిటీ బిఆర్ఎస్వి విద్యార్థి నాయకుడు వాడపల్లి నవీన్ ఖమ్మంలో జరుగుతున్న భీమ్ దీక్షలో భాగంగా మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలపై అదేవిధంగా హాస్టల్ అడ్మిషన్ రద్దు చేసిన నేపథ్యాన్ని గుర్తుచేస్తూ బిఆర్ఎస్ పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని నిరంతరం విద్యార్థుల సమస్యల పరిష్కారం పట్ల నిరంతరం కృషి చేస్తుంది,సమస్యలపై పోరాటం సాగించాలని త్వరలోనే యూనివర్సిటీకి వస్తానని తెలిపారన్నారు.

## ప్రభుత్వ కృతజ్ఞత సభను విజయవంతం చేయండి

*తిరుమలగిరి మార్చి 15 ప్రభాతవార్త.*



నేడు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్లోలో జరిగే ఎస్ సి వర్గీకరణ బిసి గణన చేసినందుకు తుంగతుర్తి శాసనసభ్యులుమందుల సామేలు ఆధ్వర్యంలో జరిగే ప్రభుత్వ కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మంత్రులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వేంకట రెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నల్గొండ పార్లమెంటు సభ్యులు కందూరు రఘువీర్ రెడ్డి, మాజీ మంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ పాల్గొంటారు. కావునా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి తిరు కళ్యాణం

*మోతే .. మార్చి 15 ప్రభాత వార్త.*



.మండలం లోని ఉర్లుగొండ గ్రామంలోని శ్రీలక్షి ్మనరసింహస్వామి తిరు కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శనివారం తెల్లవారుజామున శ్రీ లక్షి ్మ నరసింహ స్వామి కళ్యాణాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సమీప గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని స్వామివారి కళ్యాణాన్ని కన్నుల పండగగా వీక్షి ంచారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## రైతాంగ పోరాటంలో రాజీలేని పోరు

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కెరటం భీమిరెడ్డి నరసింహారెడ్డి అని ఎం సిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న , సూర్యాపేట జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ లు తెలిపారు. శనివారం భీమిరెడ్డి నరసింహారెడ్డి 103 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏపూరి సోమన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ1922వ సంవత్సరం మార్చి 15 న సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం లో భీమిరెడ్డి రామిరెడ్డి చొక్కామ్మ దంపతులకు 100 ఎకరాల భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటానికి శ్రీకారం చుట్టి 10 లక్షల ఎకరాల భూమినీ పేద ప్రజలకు పంచి, 4500 మంది అమరులైన ఆ పోరాటానికి నాయకత్వం వహించారని తెలిపారు. రెండుసార్లు శాసనసభ్యుడిగా,మూడుసార్లు పార్లమెంటు సభ్యులుగా ఎన్నికై ప్రజా సమస్యలపై స్పందించి రామన్నపేట నుండి నడికుడి వరకు రైలు మార్గాన్ని సాధించారని కొనియాడారు. ప్రజలకు సాగునీరు, త్రాగునీరు కొరకు పోరాటం చేసి గోదావరి నీళ్లు తీసుకొచ్చిన ఘనత భీమిరెడ్డి గారిదేనని అన్నారు. 1996లో సిపిఐఎం లో సామాజిక న్యాయం కొరవడినదని ,ఆ పార్టీ నుండి బయటికి వెళ్లి సిపిఎం బీఎన్ పార్టీ ఏర్పాటుచేసి 1998 డిసెంబర్ రెండో తారీఖున సూర్యాపేటలో లక్ష



మందితో సామాజిక న్యాయ సభ జరిపిన చరిత్ర బిఎన్ గారిదేననీ అన్నారు. 2000 సంవత్సరం ఫిబ్రవరి రెండో తారీఖున తోటి ఉద్యమ సహచరులు ఎం సి పి ఐ వ్యవస్థాపకులు అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ స్థాపించిన పార్టీలో సిపిఎం బీఎన్ పార్టీని విలీనం చేసి నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేస్తూ అనేక ప్రజా పోరాటాలు నిర్వహించి పాతికేళ్ల పార్లమెంటరీ ఉద్యమ సారథిగా, రాష్ట్రపతి అవార్డు గ్రహీతగా, కృష్ణ గోదావరి నది జలాల అనుసంధాన కర్తగా, సామాజిక న్యాయ రథసారథిగా, ఎం సిపిఐయు పోలిట్ బ్యూరో సభ్యుడిగా ప్రజా ఉద్యమాలు నిర్వహించి 2008 మే 9న మరణించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సిపిఐయు జిల్లా నాయకులు నలుగురి రమేష్ ,వేముల పెద్ద నరసయ్య, లింగంపల్లి ఓంకార్ పంచాయతి రాజ్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నల్లెడ తిరుమల్ రెడ్డి

*..నూతనకల్.. మార్చి 15 ప్రభాత వార్త*



.ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా నియమితులైన అద్దంకి దయాకర్ ను మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నల్లెడ తిరుమల్ రెడ్డి శనివారం హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గుగులోత్ బాలాజీ నాయక్,హేమంత్ రెడ్డి, మనీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోతే మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

*మోతె...మార్చి 15 ప్రభాత వార్త*



మోతే మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని బిక్య తండా గ్రామంలో ఎండిపోయిన వరి పంటలను సిపిఎం ప్రతినిధి బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండిపోయిన వరి పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అధికారులు యుద్ధప్రాతిపదికన మోతే మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి , నష్టపోయిన రైతులకు ఎకరాకు 30,000 రూపాయలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బానోత్ లచ్చిరాం నాయక్, చర్లపల్లి మల్లయ్య, జంపాల స్వరాజ్యం, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బానోతు వెంకన్న, నాయకులు బానోత్ రమేష్, బానోత్ వెంకన్న నాయక్, బానోతు పాప, బానోతు హెమ్లా నాయక్, బానోతు సూర్య తదితరులు పాల్గొన్నారు.

# జగదీశ్వర్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 15 ప్రభాతవార్త*

ప్రభుత్వ అసవర్ధతను అసెంబ్లీ వేదికగా ప్రశ్నించిన మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిని సమావేశాల నుంచి సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్రి నర్సింహా ఆరోపించారు. జగదీష్‌రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం రాష్ట్ర జాయింట్ యాంక్షన్ కమిటీ అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ జగదీష్‌రెడ్డి సస్పెన్షన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఓ రైతుగా రైతుల సమస్యలపై అసెంబ్లీలో జగదీష్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించడాన్ని జీర్ణించుకోలేక సభ నుంచి కుట్ర పూరితంగా చేసిందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ గడ్డం మురళీధర్‌రెడ్డి, జక్కిడి ధన్వంతరెడ్డి, శివరాత్రి విద్యాసాగర్, నలపరాజు రమేష్, మైల యాదవరెడ్డి,



కట్టెల భిక్షపతి, మన్నె చిత్రసేనారెడ్డి, తెలంగాణ భిక్షం, తిరుమలేష్, వీరమల్ల జంగయ్య, గంగదేవి సత్తయ్య, వడ్డెపల్లి గాలయ్య, శ్రీనివాస్, రాసాల వెంకటేశం, రాచకొండ గిరి, జక్కిడి యాదిరెడ్డి, బోయ శ్రీరాములు, పగిళ్ల శ్రీకాంత్, గుమ్మాల ప్రవీణ్, నోముల సుకుమార్, చిలివేరు శంకర్, సిరిపంగి గాలయ్య, ఎల్లయ్య, పక్కీర్ తదితరులున్నారు.

# ఘనంగా విగ్రహాయంత్ర, ప్రతిష్ట మహోత్సవ వేడుకలు

*గుండాల మార్చి 15 ప్రభాతవార్త:*

మండలకేంద్రంలోని శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి, శ్రీ వేణుగోపాల స్వామి, శ్రీ భక్త ఆంజనేయస్వామి విగ్రహా యంత్ర ప్రతిష్ట మహోత్సవం శనివారం నిర్వహించారు. ఆలయ ఆవరణలో మంటపపూజ ,స్థాపిత దేవత హోమం ,దాన్యాధివాసం, అన్నదివాసం ,పుష్పాభివాసం షయాదివాసం పూజా కార్యక్రమాల అనంతరం గ్రామం నుండి ప్రతి ఇంటి నుండి 5 కిలోల బియ్యం ,నూట ఒక రూపాయితో ప్రతిష్టించే స్తంభాలపై బియ్యము ,పూలు ,పండ్లు ధ్వజ స్తంభానికి సమర్పించుకున్నారు .ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటి నుండి ఆలయానికి వచ్చేంతవరకు భాజా భజంతులతో డప్పు వాయిద్యాలతో శివశక్తులతో ఆలయ ప్రవేశం చేసి ఆలయంలో ఈ కార్యక్రమం ముగించారు . ఈ సందర్భంగా ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ వేణుగోపాల స్వామి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు



శాలువా, మెమెంటుతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పూజారి ఉప్పుల రమేష్ శర్మ, దాతలు ఆవుల వెంకట్ ,ఆవుల ఉపేందర్, రాచకచ్చులు బిక్షపతి ,కుంచాల అంజిరెడ్డి సుశీల , కొడపర్తి భాస్కర్ ,గిరి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందడి రామకృష్ణారెడ్డి, ఎండి .ఖలీల్, బబ్బురి సుధాకర్, గిరి కత్తుల శ్రీనివాస్ గౌడ్, మాదర బోయిన శ్రీనివాస్ , సూదగాని రామచంద్రయ్య, డాక్టర్ పొడి శెట్టి వెంకన్న, మాదర బోయిన రామ్ మల్లు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు వినియోగదారుల హక్కులపై అవగాహన కల్గి ఉండాలి

*భువనగిరి రూరల్ మార్చి 15 ప్రభాతవార్త :*

విద్యార్థి దశ నుండే వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకొని, మోసాలకు గురి కాకుండా ఉండాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ తెలిపారు. మేడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో శనివారం "ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం2025"అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ప్రతి వస్తువు కొనుగోలు చేసినప్పుడు ఎం.ఆర్. పి. రేటు కంటే ఎక్కువ చెల్లించరాదని, దాని తయారు చేసిన తేదీ, చివరితేదీ, బ్యాచ్ నెంబర్ చూసుకొని కొనుగోలు చేయాలని అన్నారు. వస్తువు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా దానికి సంబంధించిన బిల్లును అడిగి తీసుకోవాలని ఆయన కోరారు."1986, 2019 వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాలపై" ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని,



వినియోగదారులను చైతన్య పరిచే "వినియోగదారుల హక్కుల కరపత్రం" ఆవిష్కరించారు. ఈ సమావేశంలో విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు జిట్టా భాస్కర్ రెడ్డి, పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు జి. చంద్రశేఖర్ రెడ్డి, మేడిపల్లి పంచాయతీ కార్యదర్శి బోగ గణేష్, ఉపాధ్యాయులు సత్తయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారులపై వేటు

## అవినీతితో అంటగాగిన వారిపై

### చర్యలకు రంగం సిద్ధం నివేదికల ఆధారంగా ప్రక్షాళ

### అధికారుల గుండెల్లో గుబులు నేతల ప్రసన్నంకై పరుగులు

*భువనగిరి ,మార్చి 15 ప్రభాతవార్త:*

రెవిన్యూ అధికారుల అవినీతి దందాలపై వార్తలో ప్రచురితమైన వరుస కథనాలకు జిల్లా కలెక్టర్ స్పందించారు .శాఖాపరమైన లోసుగులను ఆసరాగా చేసుకుని అవినీతిలో ఆరితేరిన కొంతమంది అధికారుల తీరుపై వలస కథనాల్లో పేర్కొన్న అంశాలపై జిల్లా కలెక్టర్ ఇప్పటికే ఆరా తీశారు. ధనార్జనే ధ్యేయంగా అమాయకులను మోసం చేస్తూ కాసుల కక్కుర్తికి పాల్పడిన అధికారులపై రేపో ,మాపో వేటు వేసేందుకు జిల్లా కలెక్టర్ సిద్ధమవుతున్నారు. బాధితుల ఆరోపణల, ఫిర్యాదుల పట్ల స్పందించిన జిల్లా కలెక్టర్ రెవిన్యూ శాఖలో అక్రమాలకు పాల్పడుతున్నారని వచ్చిన ఆరోపణలపై బదిలీ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. లేని భూములను రికార్డుల సృష్టించి సర్వే నెంబర్లకు సంబంధంలేని వ్యక్తుల పేరిట పాస్ పుస్తకాలను జారీ చేసిన అక్రమార్కులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక నివేదిక తెప్పించుకున్నట్లు తెలుస్తుంది. చనిపోయిన వ్యక్తులను బతికినట్లు రికార్డులు సృష్టించడంతోపాటు బతికిన వ్యక్తులను చనిపోయినట్లు రికార్డులను తయారు చేయడంతో పాటు అవకతవకలకు పాల్పడ్డ రెవిన్యూ అధికారులపై ఇప్పటికే భువనగిరి ఆర్డిఓ ద్వారా ప్రత్యేక విచారణ నివేదిక తెప్పించుకొని బాధ్యులపై కొరడా జలపించేందుకు జిల్లా కలెక్టర్ నివేదికలు సిద్ధం చేశారని విశ్వసనీయంగా తెలిసింది. ప్రభుత్వ ఆదాయానికి గండికోడుతూ ఇసుకను అక్రమంగా తరలిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే బాహటంగానే బేరాసారాలు కుదుర్చుకొని ఇసుక అక్రమ రవాణా వ్యాపారులకే కొమ్ముకాస్తున్నారని వచ్చిన ఆరోపణలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి శాఖ పరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఒకే తాసిల్దార్ కార్యాలయంలో ఏళ్ల తరబడి నుంచి విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని ప్రక్షాళన చేసేందుకు జిల్లా కలెక్టర్ అడుగులు వేసినట్లు సమాచారం. ఇది ఇలా ఉండగా రేపు, మాపో తమ అక్రమ బాగోతాలతో వేటు పడుతుందని భావించిన కొంతమంది అధికారులు నేతలను ప్రసన్నం చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు. ఏది ఏమైనా జిల్లాలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న రెవెన్యూ శాఖలో పనిచేసే కొంతమంది అధికారుల నిర్వాకంపై జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు.




# జగదీశ్వర్‌రెడ్డిని సభ నుంచి సస్పెన్షన్ చేయడం సరికాదు

*చౌటుప్పల్, మార్చి 15 ప్రభాతవార్త*

రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సమావేశంలో మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిని సమావేశాల నుంచి పూర్తిగా బహిష్కరించడం సరికాదని తెలంగాణ ఉద్యమ కారుడు, బిఆర్ఎస్‌వై రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ అన్నారు. స్పీకర్ మీద ఎలాంటి వ్యక్తిగతమైనటువంటి దూషణలు చేయలేదని, రాజకీయ దురుద్దేశంతోనే జగదీశ్వర్‌రెడ్డిని సభ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చర్యలకు పూనుకుందన్నారు. విద్యార్థి దశ నుంచి విప్లవ రాజకీయాల్లో పనిచేసిన వ్యక్తి జగదీష్‌రెడ్డి జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పదేళ్ల పాటు పనిచేసిన వ్యక్తిని సభ నుంచి బహిష్కరించడం హేయమైన చర్య అన్నారు.

# అత్మకూరు(ఎం) మండలంను కరువు మండలంగా ప్రకటించాలి:

## సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం.

*ఆత్మకూరు(ఎం) మార్చి 15 ప్రభాతవార్త:*



వర్షాబావ పరిస్థితులు, భూగర్భ జలాలు అడుగంటడం వల్ల పంట పొలాలు ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పోసాని కుంట గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రైతులతో కలసి ఎండిపోయిన వరి పంటలను పరీక్షి ంచి కరువు రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిపంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులు ఆరుగాలం శ్రమించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర మానసిక వేదనతో దిక్కుతోచని పరిస్థితులల్లో ఉన్నారని, ప్రభుత్వం ముందు చూపు లేకుండా, యాసంగి సీజన్ ప్రారంభంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలను సాగుచేసే విధంగా చెప్పకపోవడంతో, అధికారుల క్షేత్ర స్థాయి పర్యటనలు చేయకపోవడంతో, నిరక్ష ్యంగా వ్యవహరించడం వలన రైతుల పాలిట శాపంగా మారిందన్ని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి ఉందన్నారు.ప్రభుత్వ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో విచారించి ఎకరాకు రూ.30000 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇవ్వలేని పక్షంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులతో పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు తమ్మల సత్యనారాయణ రెడ్డి, బడికె ఐలయ్య, నెమ్మాని నరసయ్య, సామ వెంకటరెడ్డి, వేపూరి బుగ్గ రాములు, జయమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వారి తిరుకళ్యాణోత్సవం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 15*

మండలంలోని అక్కెనపల్లి గ్రామంలోని శ్రీ భూనీళా గోదా సమేత శ్రీ సాలగ్రామ వెంకటేశ్వరస్వామిదేవాలయంలో అధ్యయన వార్షిక బ్రహ్మోత్సవాలు కనులపండుగగా నిర్వహించబడుతున్నారు.ఉత్సవాలలో భాగంగా శనివారం స్వామి అమ్మవార్ల తిరుకళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు.యాదాద్రి నారసింహుని ఆలయంలో సేవలందించిన విశ్రాంత అర్చకులు కారంపూడి లక్ష్మీనర్సింహ్మాచార్యుల ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.కళ్యాణోత్సవ ఘట్టాలను వివరిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తూ కళ్యాణోత్సవాన్ని జరిపించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.ఈ నెల 19న ఉత్సవాలు ముగియనున్న నేపథ్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటి సభ్యులు కోరారు.కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, జిల్లా నలుమూలలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఉత్సవాలలో భాగంగా ఈ నెల 18న చక్రతీర్థం, 19న దోపోత్సవం కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

## మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

*భువనగిరి, మార్చి 15 ప్రభాతవార్త :*

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తూ వడదెబ్బకు గురై చనిపోయిన మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. రామన్నపేటకు చెందిన శ్యామల లింగమ్మ, రాజపేట మండలం సింగారం గ్రామానికి చెందిన బొల్లారం నర్సమ్మలకు 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, వ్యవసాయ కూలీలకు, జాతీయ ఉపాధిహామీ కార్మికులకు కూడా ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఉపాధి హామీ పని ప్రదేశంలో నీడ కోసం టెంటు వేయాలని, త్రాగడానికి మంచినీరు ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రమాదం జరిగినప్పుడు ప్రథమ చికిత్స అందించడానికి మెడికల్ కిట్టు ఏర్పాటుచేయాలని, వడదెబ్బకు గురి కాకుండా ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు కూలీలకు రోజువారిగా అందించాలని, కార్మికులందరికీ నూతన పనిముట్లు ఇవ్వాలని, ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయమే పని ప్రారంభించి 11



గంటలలోపు పని ముగించాలని, చేసిన పనికి వారం వారము వేతనము చెల్లించాలని, కనీస కూలీ 800 వందల రూపాయలు ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి డి.ఆర్.డి.ఏ పిడి నాగిరెడ్డికి మెమోరండం అందజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, కటికల రామచంద్రం, జిల్లా నాయకులు కొండ అశోక్, వి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో నేడే కృతజ్ఞత సభ

*....తుంగతుర్తి మార్చి 15 ప్రభాతవార్త*

దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ అమలు తో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగనలను చేపట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపేందుకు స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కృతజ్ఞత సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండల కేంద్రంలో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞత సభకు సుమారు 20 వేల మందితో ఆదివారం సాయంత్రం 3 గంటలకు నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎస్సీ వర్గీకరణ బీసీ కులగణను విజయవంతంగా చేసిన





సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభకు ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి. ఉత్తంకుమార్ రెడ్డి తో పాటు ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. జుక్కల్, ధర్మపురి, మానకొండూరు, చేవెళ్ల ఎమ్మెల్యేలతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలు హాజరు కానున్నారు. దీంతో నియోజకవర్గ కేంద్రంలోని ప్రధాన వీధులు కాంగ్రెస్ పార్టీ జెండాలు, ఫ్లెక్సీలతో కళకళలాడుతున్నాయి . తుంగతుర్తి వేదికగా ప్రతిపక్ష పార్టీల తీరును ఎండగట్టేలా నాయకుల ప్రసంగం సాగనున్నట్లు సమాచారం. సాయంత్రం ప్రారంభమయ్యే బహిరంగ సభ ఏర్పాట్లను సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే మందుల సామెల్ సభ ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ... దశాబ్ద కాలంగా గత ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణను చేపట్టడంలో విఫలమయ్యాయని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గాని గత తెలంగాణ ప్రభుత్వంలో గాని బీసీ గణన,ఎస్సీ గణన ఇంత వరకు చేయలేదని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశంలోనే మొదటగా తెలంగాణ ప్రభుత్వం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన నిష్పక్షపాతంగా చేసిన ఘనత దక్కిందన్నారు అందుకు కృతజ్ఞత పూర్వకంగా ఈ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలో వెంపటి పెద్ద చెరువు ను రిజర్వాయర్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. కరివిరాల కొత్తగూడెం గ్రామంలో 20 వేల టన్నుల గోదాం ఏర్పాటుకు మంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. ఇటీవల నిండు అసెంబ్లీలో దళిత స్పీకర్ పై సూర్యాపేట ఎమ్మెల్యే అహంకార పూరిత మాటలు మాట్లాడడం తగదని మండిపడ్డారు. నేడు నిర్వహించే సభ విజయవంతానికి ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, రాష్ట్ర నాయకులు అభిషేక్ రెడ్డి, ఇందుర్తి వెంకటరెడ్డి,జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, దాసరి శీను, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, కలకొట్ల మల్లేష్, అశోక్ యాదవ్. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, యువజన నాయకులు కోరుకోప్పుల నరేష్, కొమ్ము జోహార్, కొండ రాజు, అనూక్,గుండగాని మహేందర్,పాల్వాయి నాగరాజు,బొడ్డు వెంకట్, మిరియాల నాగయ్య, మాచర్ల అనిల్. ఉప్పుల రాంబాబు. . మంగళపల్లి నాగరాజు, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష

*మధిరాల/మార్చి 16: ప్రభాతవార్త:*

మండల కేంద్రం లో అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష 4వ రోజు కు చేరుకోవడం జరిగింది మండల కేంద్రం లో మండల ఇన్చార్జ్ కొడిశాల లింగయ్య ఆధ్వర్యంలో శనివారం నాటికి నాలుగవ రోజుకు చేరుకున్న దీక్ష ఈ దీక్షను బిజెపి నాయకులు ధనియాల సంబయనాయుడు ప్రారంభించగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎస్ ఏ రజాక్ పార్టీ నాయకులు కార్యకర్తలతో వచ్చి ఎస్సీ వర్గీకరణ పై నిరసన దీక్షకు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఎస్సీ వర్గీకరణ కోసమేనని గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వం మాల మాదిగల మధ్య గొడవలు పెట్టకుండా ఏబిసిడి వర్గీకరణను చిత్తశుద్ధితో కులాల ప్రాతిపదికన చేయాలని డిమాండ్ చేశారు ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి పాల్వాయి బాలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏ బి సి డి రిజర్వేషన్లను అమలు చేయకుండా జాప్యం చేస్తూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షి గా అన్ని రాష్ట్రాల కంటే ముందుగానే రిజర్వేషన్లను అమలు చేస్తానని చెప్పి వేల ఉద్యోగాల నోటిఫికేషన్ నియామకాలు చేసుకుంటూ మాదిగ మాదిగ ఉప కులాలకు అన్యాయం ఆగ్రహం వ్యక్తం చేశారు వెంటనే నోటిఫికేషన్లు గాని ఉద్యోగ నియామకాలు గాని నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ దీక్షకు మద్దతు ఇచ్చిన బిఆర్ఎస్ నాయకులు బెజ్జంకి శ్రీరామ్ రెడ్డి, పాతూరు లింగారెడ్డి, రేసు వెంకన్న, అంజపల్లి వెంకన్న, సూరారపు రాజు, సుంచు మధు గోల్కొండ మల్లేష్ వడ్డానం మధుసూదన్ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాంపాక సత్తయ్య మాదిగ ధర్మారపు రామచంద్రు వంగూరి వినయ్ రాంపాక నాగరాజు మాజీ వార్డ్ మెంబర్ రాంపాక వెంకన్న పుల్లూరి వంశీ రాంపాక రవి రాంపాక సుధాకర్ బైండ్ల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు దండే నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## 40 దాటితే ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలి

*బీబీనగర్, మార్చి ప్రభాతవార్త:*



40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాల్సిందేనని ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ వికాస్ భాటియా అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ హాస్పిటల్ లో శనివారం నేత్ర వైద్య విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ గ్లాకోమా వారోత్సవాలు బాగా అవగాహన, స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ ప్తాల్మాలజీ విభాగం లో నూతనంగా ఏర్పాటు చేసిన లేజర్ యంత్రాన్ని భాటియా ఆవిష్కరించారు. ఈ సెమినార్ కు ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి డాక్టర్ సిద్ధార్థ దీక్షి త్ విద్యార్థులతో తన అనుభవాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ అభిషేక్ అరోరా,డీన్ డాక్టర్ రాహుల్ నారంగ్, ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ డాక్టర్ మహేశ్వర్ లక్కిరెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ సిద్దరాం ఎస్ జాతి తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ దీక్షకు బయలుదేరిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు...

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 15*

ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ చేత ప్రారంభంకానున్న భీమ్ దీక్షకు బయలుదేరిన మహాత్మాగాంధీ యూనివర్సిటీ స్వేరో కమిటీ విద్యార్థులు.ఈ సందర్భంగా స్వేరో కమిటీ విద్యార్థులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు ఫూలే,బాబా సాహెబ్ అంబేద్కర్ లాంటి మహనీయుల ఆలోచనలను ఆచరణలో తీసుకవచ్చే విధానమే స్వేరో భీమ్ దీక్ష.మార్చి15 నుండి ఏప్రిల్ 14వరకు పవిత్ర మాసంగా భావిస్తూవేల సంవత్సరాలుగా మానవ జాతిని పట్టి పీడిస్తున్న దురలవాట్లను మరియు సాంఘిక రుగ్మతలను రూపుమాపి,దురలవాట్లను వదిలి చదువు అనే ఆయుధంతో సంపూర్ణమైన జ్ఞానవంతమైన జీవితంతో బ్రతకండి అంటూ సమాజ హితం కోరుతూ,సమాజ శ్రేయస్సు కోసం అన్ని వర్గాల అభివృద్ధి కోసం సేవలు అందిస్తూ స్వేరో భీమ్ దీక్షతో సరికొత్త జ్ఞాన సమాజ స్థాపనలో బాగస్వాములవుదాం రండి అండి పిలుపునిచ్చారు.

## భీమ్ దీక్షకు బయలుదేరిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 15*

ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ చేత ప్రారంభంకానున్న భీమ్ దీక్షకు బయలుదేరిన మహాత్మాగాంధీ యూనివర్సిటీ స్వేరో కమిటీ విద్యార్థులు.ఈ సందర్భంగా స్వేరో కమిటీ విద్యార్థులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు ఫూలే,బాబా సాహెబ్ అంబేద్కర్ లాంటి మహనీయుల ఆలోచనలను ఆచరణలో తీసుకవచ్చే విధానమే స్వేరో భీమ్ దీక్ష.మార్చి15 నుండి ఏప్రిల్ 14వరకు పవిత్ర మాసంగా భావిస్తూవేల సంవత్సరాలుగా మానవ జాతిని పట్టి పీడిస్తున్న దురలవాట్లను మరియు సాంఘిక రుగ్మతలను రూపుమాపి,దురలవాట్లను వదిలి చదువు అనే ఆయుధంతో సంపూర్ణమైన జ్ఞానవంతమైన జీవితంతో బ్రతకండి అంటూ సమాజ హితం కోరుతూ,సమాజ శ్రేయస్సు కోసం అన్ని వర్గాల అభివృద్ధి కోసం సేవలు అందిస్తూ స్వేరో భీమ్ దీక్షతో సరికొత్త జ్ఞాన సమాజ స్థాపనలో బాగస్వాములవుదాం రండి అండి పిలుపునిచ్చారు.

# శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన ఘనంగా మహాలక్ష్మి మహోత్సవం

*మేళ్లచెరువు మార్చి 15 ప్రభాతవార్త*

స్థానిక శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీమహాలక్ష్మి యాగ మహోత్సవ కార్యక్రమా లు, శ్రీయాగం కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. పూర్ణాహుతి, అభిషేకములు, హారతులు, గుడిసేవలు శాస్రోక్తంగా వైభవంగా జరిగాయి. మేళ్లచెరువులోవేంచేసియున్న శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, శ్రీకోదండ రామాలయ ంలో శ్రీవిష్ణుసహస్ర నామపారాయణములు, అర్చనలు, అభిషేకములు, హారతులు, పల్లకీ సేవలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నల్లాన్ చక్రవర్తుల వెంక ట ప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచా ర్యుల ు,నర గిరినాధుని రంగభట్టరాచార్యులు,సుదర్శనం ప్రసాదాచా ర్యులు,మో హనకృష్ణమాచార్యులు,జోష్యుల శ్రీరామచం ద్రమూర్తి,మారేపల్లి



పవన్‌కుమారాచార్యులు,బొర్రా రాజగోపాలాచార్యులు,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గరిడేపల్లిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ల్యాబ్ ప్రారంభం

*గరిడేపల్లి,మార్చి15,ప్రభాతవార్త :*

గరిడేపల్లి మండలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ల్యాబ్‌ను మండల విద్యాధికారి పానుగోతు చత్రునాయక్ శనివారం ప్రారంభించారు. జిల్లాలో మొత్తం 13 పాఠశాలలను ఈ కార్యక్రమానికి ఎంపిక చేయగా, మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలలు వెలిదండ, రాయినిగూడెం, గానుగబండలో ఈల్యాబ్‌లు ఏర్పాటు చేశారు. కృత్రిమ మేధ ల్యాబ్ ప్రారంభంతో విద్యార్థులకు ఆధునిక సాంకేతికతపై అవగాహన పెంపొందించేందుకు అవకాశం లబిస్తుందన్నారు. ఈసాంకేతిక విద్యార్థుల భవిష్యత్తుకు ఉపకరిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో



కీతవారిగూడెం కాంప్లెక్స్ హెచ్ఎం ఎం. సువర్ణ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకయ్య, నాగమణి, పిచ్చయ్య, ఉపాధ్యాయులు చంద్రయ్య,పద్మ,బాల సైదిరెడ్డి,ఉపాధ్యాయులు జానకిరెడ్డి, సిహెచ్. వెంకటేశ్వరరావు, సిఆర్పిలు ఆర్. రామకృష్ణ, జి. వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు పోటు రామారావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కరువు పనోళ్లకు...సౌలత్‌లు కరువు



*హుజూర్‌నగర్ రూరల్,మార్చి14,ప్రభాతవార్త:*

ఉపాధిహామీ పనులు జరుగుతున్న ప్రదేశంలో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని చట్టం ఉన్నా సౌలత్‌లు కల్పించడంలో అదికారులు విఫలమయ్యారని తెవ్యకా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్ అన్నారు .శనివారం మండలంలోని అంజలిపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనుల వద్ద అందిస్తున్న వసతులు సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పని ప్రదేశంలో త్రాగునీరు,నీడ లాంటి కనీసవసతులు కల్పించకపోవడంతో కూలీలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిప్పుల కొలిమిలాగా మండుతున్న ఎండలో ఉపాధిహామీ కూలీల తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధిహామీ కూలీల పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని నిబంధనలు ఉన్నా క్షేత్రస్థాయిలో అదికారులు ఎక్కడా సరైన ఏర్పాట్లు చేయలేదని చెప్పారు.ఇటీవల ఎండలు తీవ్రంగా ఉండడంతో కూలీలు అస్వస్థతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . అల సటగా ఉంటే పొదలు, చెట్ల చాటున సేద తీర్చుకోవాల్సి న పరిస్థితి ఎదురవుతోందని చెప్పా రు.పనిప్రదేశం లో ప్రథమ చికిత్స క ట్టు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటి సౌకర్యాలు అందించాలని నిబంధన ఉన్నా ఇవేవీ ఎక్కడ అందుబాటులో లేవన్నారు. ఉపాధిహామీ పనుల్లో పాల్గొనే కూలీలకు వేసవికాలంలో సమ్మర్‌అలవెన్స్ చెల్లించాలని ఉన్నా దానిని అమలు చేయడంలో అధికారులు ఘోరంగా వైఫల్యం చ ందారని అన్నారు. వేసవిలో పనులు ప్రారంభమై పక్షం రోజులు కావస్తున్న పని ప్రదేశాలలో మోలిక వసతులపై అధికార యంత్రాంగం దృష్టి సారించడం లేదన్నారు. ప్రతి పేదకుటుంబానికి ఏడాదిలో 100 రోజులు పని కల్పించాలని ఉపాధిహామీ చట్టం లోని రూల్స్ అధికారులు పట్టించుకోవటం లేదని విమర్శించారు. అనేకమంది పేదలు ఉపాధి హామీ పై ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్నారని గుర్తు చేసారు.ఉపాధిహామీ పనులకు పార,గడ్డపార,తట్టలు అదికారులులే సమకూర్చాల్సి ఉండగా వారు పట్టించుకోవటం లేదని చెప్పారు.పని ప్రదేశంలో మోళిక వసతులపై అధికారులు దృష్టి సారించాలని ,నీడ ,త్రాగునీరు , పనికి ఉపయోగించే వస్తువులను అదికారులే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో షేక్ ఖాసిం, కొప్పుల నాగమ్మ, కాశయ్య ,వెంకన్న ,పావని, ఎంకమ్మ ,సీతారామయ్య,సీత,కోటమ్మ,జ్యోతి,హైదరెల్లి, దేవేందర్‌రెడ్డి,సైదిరెడ్డి,కోటిరెడ్డి,నరేష్ ,లక్ష్మి,రమాదేవి గోవిందమ్మ,సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఉద్యోగ కల్పనకు హామీ

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, మార్చి 15 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామ శివారులో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో ఇండ్లు కోల్పోయిన కుటుంబాలకు ఉద్యోగ కల్పనకు ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని కపురాతండా,మోదుగులకుంట గ్రామాలకు చెందిన బాధితులకుఉద్యోగ కల్పన నిమిత్తం శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇంధనశాఖ సిఎండి ఇస్రాత్ సాధిక్‌అలీనికలిసినట్లు తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన ఉపముఖ్యమంత్రి అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ఉద్యోగ నియామకాలతేదిని ఖరారు చేసి ప్రతి ఒక్క బాధిత కుటుంబానికి ఉద్యోగ నియామకపత్రాలు అందజేస్తామని హామీనిచ్చారు.



# బెట్టింగులపై నిఘా పెంచాం మోసపూరిత ప్రకటనలు నమ్మవద్దు

## బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు ఎస్పీ నరసింహ

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ కె నరసింహ ఒక ప్రకటనలో హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగింది, ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ప్రజలు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారు అన్నారు. ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్లైన్ లో పెయింగ్ గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని అంతర్జాల సంస్థల్లో డబ్బు పెట్టుబడుల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపినారు. అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్ నందు పెట్టుబడులు పెట్టడం వల్ల కూడా ప్రజలు మోసాలబారిన పడుతున్నారు అన్నారు. బెట్టింగ్ యాప్ లు చాలా ప్రమాదకరమైనవి, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుంది, యాప్ నిర్వాహకుల నుండి బెదిరింపులు వస్తాయి అన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ కి బానిసలుగా మరి అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని. ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతోందని వీటి కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లు ఆయా యాప్ నిర్వహకుల సూచనల మేరకే ఆపరేట్ చేయబడుతాయని, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుంది ఫెక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈఅక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షి ంచేది లేదని ప్రజలు,యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100 కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లాలో సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దని, ఆన్‌లైన్ బెట్టింగ్ , ఆన్‌లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

# పన్నులు వసూలు చేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



టాక్స్ ఈ నెలాఖరు వరకు వసూలు చేయాలని జిల్లా ఆదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. శనివారం సాయంత్రం ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రెటరీ, కలెక్టర్ సమావేశమందిరం నుండి వెభేక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టాక్స్ వసూలు ఈనెల 20వ తేదీ లోపల 90 శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎల్ ఆర్ ఎస్ 2020 కి సంబంధించిన లబ్ధిదారులు ఈనెల 31వ తేదీ లోపల ఫీజు చెల్లించి ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీని పొందాలని లబ్ధిదారులకు కలెక్టర్ తెలిపారు. ఎంపీవోలు షెడ్యూల్ ప్రకారం ఇన్స్పెక్షన్ చేయాలని ప్రజలకు కలెక్టర్ కోరారు ఈ విభక్తి వీడియో కాన్ఫరెన్సో డిపిఓ యాదయ్య అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.